సూర్య
18వ వసంతంలోకి
అన్నమయ్య
ఆదివారం 2 మార్చి 2025 : పేజీలు 8

# పోసాని కృష్ణ మురళినీ పరామర్శించిన ఆకేపాటి

- కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్లకు అనుమతి నిరాకరించిన సబ్ జైలు అధికారులు,,
- రాజంపేట ప్రభుత్వాసుపత్రి, కడప రిమ్స్‌లలో పోసానికి అన్నిరకాల వైద్య పరీక్షలు




**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** వైసిపి ప్రభుత్వ హయాంలో వైసిపి నాయకులు, ప్రముఖ సినీ నటులు పోసాని కృష్ణమురళి ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యల వ్యవహారంలో ఆయనను అరెస్టు చేసి రిమాండ్ కొరకు రాజంపేట సబ్ జైలుకు తరలించిన మిగతా 2లో




# జాతరో జాతర..
# గంగమ్మ తల్లి జాతర



- లక్షలాదిగా తరలివచ్చిన భక్తజనం
- కాపాడవమ్మ అంటూ అమ్మవారిని దర్శించుకున్న లక్షలాది మంది భక్తులు
- సంతానాన్ని ప్రసాధించవమ్మ అంటూ వరపడిన మహిళలు
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చాందిని బండ్లు
- భక్తుల దాహార్తిని తీర్చిన జర్నలిస్టులు,మానవతావాదులు
- భక్తులను ఆకట్టుకున్న చెక్కభజన, కోలాటం -ఆకర్షణగా నిలిచిన బాణాసంచా
- జబ్బర్దస్ , ఆర్కెస్ట్రా తో ఉర్రుతలూగిన యువత

వివరాలు 2లో




-భక్తుల కోలాహాలం నడుమున ఊరేగింపుగా జాతరకు చేరిన చాగలగుట్టపల్లె అనంతపురం శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవత



## ఆకేపాటి పేరు ఉంటే
# ఆకేపాడు భూములన్నీ నీవేనా?

- -ఆకేపాటి అక్రమాల అమర్నాథ్ రెడ్డిగా మారిపోయారు
- -ఎంఎల్ఏ పదవికి రాజీనామా చేయాలి -ఆకేపాటి అనర్హత వేటు తప్పదు
- -టీటీడీకి భూములిచ్చిన ఘనుడా ఆభూములెలా వచ్చాయి
- -గన్నేసుబ్బ నరసయ్య నాయుడు, దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, చైర్మన్ చమర్తి సురేష్ రాజు ప్రశ్నల వర్షం

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** ఆకేపాటి అనే ఇంటి పేరు ఉంటే ఆకేపాడు భూములన్ని నీవేనా అని రాజంపేట రూరల్ టిడిపి అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చమర్తి సురేష్ రాజు, పట్టణ అధ్యక్షుడు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు ప్రశ్నల వర్షం కురిపించారు. శనివారం వారు పాత్రికేయులకు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి భక్తుడువని చెప్పుకుంటూ ఆ మహానుభావుడికి పంగ నామాలు పెట్టావా ఆకేపాటి అని చమత్కరించారు. అకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజంపేట ఎమ్మెల్యే మాజీ కడప జిల్లా జడ్పీ చైర్మన్ అనే నాయకుడు రాజంపేట మండలం ఆకేపాడు రెవెన్యూ గ్రామము నందు సర్వేనెంబర్ మిగతా 2లో



# దుబారాకు అడ్డుకట్ట...అభివృద్ధి కి పెద్ద పీట

- -ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం,,,
- -సీ.సీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ
- -చమర్తి జగన్ మోహన్ రాజు

**సుండుపల్లి,మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో దుబారాకు అడ్డుకట్టవేసి అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నా మని, అందుకే గ్రామాల అభివృద్ధి కి పెద్ద పీట వేసి భారీగా రోడ్లనిర్మాణం చేస్తున్నామని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి మిగతా 2లో





## దుబారాకు అడ్డుకట్ట...అభివృద్ధి కి పెద్ద పీట



(మొదటి పేజీ తరువాయి) జగన్మోహన్ రాజు తెలియజేశారు. శనివారం నాడు సుండుపల్లె మండలం నందు పర్యటిస్తూ సుండుపల్లె టౌన్ నందు ఆరెమ్మ గుడి వీధి,జె ఆర్ నగర్ వీధి లకు సంబం ధించి నూతన సి.సి రోడ్ల నిర్మాణానికి భూమి పూజచేసి పనులను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుంద న్నారు. నాణ్యమైన రహదారులతో గ్రామీణ ప్రయాణం ఆనందంగా ఉండేందుకు చిత్తశుద్ధి తో పనిచేస్తున్నామని తెలియజేశారు. సుండుపల్లె మండలంలో అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు.జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలు కూడా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కల్లే రెడ్డప్ప,మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు,మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు,టిడిపి సీనియర్ నాయకులు శివరాం నాయుడు, రాయవరం సర్పంచ్ షరీఫ్, గ్రామ అధ్యక్షులు సుబ్బరామ, పార్లమెంట్ అధికార ప్రతినిధి కిరణ్, తెలుగు యువత మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, మస్తాన్ బాబు,గౌస్,మంగిరి సురేష్, జనసేన మహిళా నాయకురాలు రెడ్డి రాణి,జనసేన అధ్యక్షులు రాజా,జంగిలి ఓబులేష్,మహిళా నాయకురాలు కల్పన,సంతోష్, సుండుపల్లె బిజెపి నాయకులు వెంకట రామరాజు, బిజెపి అధ్యక్షుడు రమణ గౌడ్, పెదినేని కాలువ సర్పంచ్ నాగేంద్ర, ఎల్వి రమణ,ఏజెంట్ రమణ బీసీ నాయకులు రమణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోసాని కృష్ణ మురళినీ పరామర్శించిన ఆకేపాటి

**(మొదటి పేజీ తరువాయి)**విషయం విదితమే. ఈ సందర్భంగా సబ్ జైల్లో ఉన్న పోసాని కృష్ణ మురళి ని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి వెళ్లి పరామర్శించారు. జైలు నుంచి బయటకు వచ్చిన ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ పోసాని కృష్ణ మురళి అరెస్ట్ చేయడం బాధాకరమని, ఆయన ఆపరేషన్ చేయించుకున్న ఓ పేషంటు అన్నారు. ఆయనకు అనారోగ్య సమస్యలతో బాగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. జైల్లో తినడానికి ఫుడ్డు సరిగ్గా లేదని , నిద్రలేమి రాత్రులతో ఆయన తీవ్ర అవస్తులు పడుతున్నారన్నారు.

**– పోసాని కలిసేందుకు కొరముట్లకు అనుమతి నిరాకరించిన సబ్ జైలు అధికారులు**

మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులకు పోసాని కృష్ణమురళిని కలిసేందుకు సబ్ జైలు సూపర్నెంట్ అనుమతి నిరాకరించారు. దీంతో ఆవేశానికి గురైన కొరముట్ల శ్రీనివాసులు నేను అనుమతికి అప్లై చేస్తే వేరే వాళ్ళని ఎలా పంపుతారని జైలు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను అనుమతి తీసుకుని జైలు వద్దకు వస్తే తన బదులుగా రాజంపేట ఎమ్మెల్యే తో పాటు ముగ్గురు వ్యక్తులను అనుమతి ఇచ్చామని ఇంకా ఎవరిని పంపించేది లేదని చెబుతూ జైలు అధికారులు ఆయన లోపల కనిపించకపోవడంతో ఆయన జైలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తనకు బదులుగా వేరే వ్యక్తికి ఎలా అనుమతిస్తారని కొరముట్ల సబ్ జైలు అధికారులను ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఆకే పార్టీ అమర్నారెడ్డి వెళుతున్న సమయంలోనే వెళ్ళమని కొరముట్లకు తెలపగా నాకు సంబంధం లేదంటూ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి లోపలికి వెళ్లిపోవడం గమనార్హం. దీంతో ఆగ్రహించిన కొరుముట్ల ఆకేపాటికి బుర్ర లేదంటూ జైలు సిబ్బందిపై ఫైర్ అయ్యారు. నేను నాలుగు సార్లు ఎమ్మెల్యేనని నన్నే అనుమతించవా మీ సంగతి చూస్తా అంటూ జైలు అధికారులతో కొరుముట్ల ఫైర్ అయ్యారు.

**– పోసాని ఆరోగ్యంగానే ఉన్నారు : రైల్వే కోడూరు రూరల్ సీఐ వెంకటేశ్వర్లు**

పోసాని కృష్ణమురళి ఆరోగ్యం బాగాలేదని తెలపడంతో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి మరియు కడప రిమ్స్ లలో అన్ని పరీక్షలు చేయించమని రిపోర్టులో నార్మల్ గా ఉన్నాయని వచ్చాయని రైల్వేకోడ రూరల్ సి వెంకటేశ్వర్లు తెలిపారు. పోసాని ఉదయం నుంచి నాటకం ఆడారని కడుపులో నొప్పి అంటే ఆస్పత్రికి తరలించడం జరిగిందని అన్ని టెస్టు చేయిస్తున్నామని పోసానికి ఎలాంటి సమస్యలు లేవని రిపోర్టులో వైద్యులు తెలపడంతో తిరిగి ఆయనను సబ్ జైలుకు తరలించడం జరిగింది అన్నారు.





## ఆకేపాటి పేరు ఉంటే ఆకేపాడు భూములన్నీ నీవేనా?

**(మొదటి పేజీ తరువాయి)**56/1 పూర్తి విస్తీర్ణం 5 ఎకరాలు కాగా ఆర్ ఎస్ ఆర్ నందు చమర్తి కుటుంబీకుల పేరుతో (పేజీ 14, 15) భూములు ఉన్నాయని, ఆవారసుల నుంచి రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా, కొనకుండా మోసగించి అమర్నాథ్ రెడ్డి తన పేరిట అక్రమంగా ఆన్లైన్ చేసుకుని 2021 సంవత్సరంలో తిరుపతి తిరుమల దేవస్థాన మునకు 1.50ఎకరములు రిజిస్ట్రేషన్ చేయించారనీ, అక్కడ టిటిడి కళ్యాణ మండపమునకు టీటీడీ దేవస్థానం డబ్బులు కోట్ల రూపాయలను ఖర్చు చేసి కళ్యాణ మండపం నిర్మించారన్నారు. ఇందుకు సంబంధించి డాక్యుమెంట్ నెంబర్ 2096/2021.లో స్పష్టంగా ఉందని వారు తెలియజేశారు. అయితే అమర్నాథ్ రెడ్డి తన భార్య జ్యోతమ్మ పేరుట ఆదే సర్వెనంబర్ 56/1 లో 5 ఎకరాముల భూమిని తిరిగి 2023 లో రిజిస్ట్రేషన్ చేయించారనీ,అందుకు సంబంధించిడాక్యుమెంట్ నెంబర్ 1771/2023 లో స్పష్టంగా ఉందని తెలియజేశారు.ఇతరుల భూమిని అమర్నాథ్ రెడ్డి రిజిస్ట్రేషన్ చేయించుకోవడమే, పూర్తి విస్తీర్ణం కంటే తనంగా రిజిస్ట్రేషన్కు పాల్పకము చట్టాన్ని ఉల్లంఘించడమేనని, అకేపాటి ప్రస్తుతం ప్రభుత్వ భూములు కబ్జా ఒకెత్తు అయితే ఇతరులకు చెందిన ఆర్ఎస్ఆర్ నందు నమోదు కాబడిన పట్టా భూములను కూడా అక్రమ ఆన్లైన్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసిన వైనం, ఆకే పాటి అక్రమాల తీరును బహిర్గతం చేస్తున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆ భూమి మా పూర్వీకులది:చమర్తి సురేష్ రాజు**

అకేపాడు రెవిన్యూ గ్రామం లోని 56/1లో ఉన్న ఐదు ఎకరాల భూమి మా పూర్వికులది అని మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ , ఆకేపాడు వాసి చమర్తి సురేష్ రాజు తెలియజేశారు. ఆర్ఎస్ఆర్ నందు 56/1 లో ఐదు ఎకరాల భూమి చమర్తి నారం రాజు గారి పిచ్చి రాజు ,పద్మ రాజు చిన్నం రాజు పేరుతో ఉందని,మరి ఆకేపాటి అమర్నాథరెడ్డి కి ఎలా వారసత్వం గా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఇలా ఆకేపాడు ప్రాంతంలో అనేక భూములను స్వాహా చేశారని, ఎదురు తిరిగిన వారిపై దాడులు చేస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ భూ దోపిడీకి పాల్పడ్డారని,అసలు టీటీడీకి ఇచ్చిన భూమిని, టిటిడి కళ్యాణమండపం నిర్మించిన తర్వాత తిరిగి తన కుటుంబ సభ్యుల పేరుతో ఆ భూమిని కూడా రిజిస్టర్ చేసుకోవడం చూస్తుంటే ప్రతి ఏడాది కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి సన్నిధికి మీ భూమిని దోపిడీ చేస్తున్న నన్ను క్షమించు స్వామి అని పాదయాత్ర చేస్తున్నావా ఆకేపాటి అని ఆయన ప్రశ్నించారు. తప్పులు చేసిన వారు ఎప్పటికైనా శిక్ష అనుభవించాల్సిందే అని, మరి వెంకటేశ్వర స్వామి ఆస్తి అయిన టీటీడీ కళ్యాణ మండపాన్ని కూడా రిజిస్టర్ చేసుకున్న వారి పరిస్థితి



ఏమిటో భవిష్యత్తే తేల్చాలని, దళితులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం, దోచుకోవడం తప్ప ఎమ్మెల్యేకి మరో పని ఉండదని సురేష్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజంపేట మండలం ఆకెపాడు రెవెన్యూ గ్రామం నందు 56/1 సర్వే నంబర్ పూర్తి విస్తీర్ణం 5 ఎకరములు అయితే టీటీడీకి 1.50 ఎకరాలు, ఆకేపాటి భార్య పేరుతో 5 ఎకరాలు ఎలా రిజిస్టర్ అయ్యాయో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామికే తెలియాలని, ఏదేమైనా అకేపాటి వెంకటేశ్వర స్వామికి శటగోపం పెట్టిన వైఖరితో భారీ మూల్యం చెల్లించక తప్పదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చొప్పా గోపాల్ రెడ్డి, కలిశెట్టి అరుణాచలం, మైనారిటీ నాయకులు మస్తాన్ భాషా, సురేంద్ర నాయుడు, ఎన్టీఆర్ కేశవా తదితరులు పాల్గొన్నారు.

## జాతారో జాతర అనంతపురం శ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతర

**లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:** యేడాదికి ఒకసారి జరిగే గంగమ్మ తల్లి జాతరకు, లక్షలాదిమంది భక్తులు తరలి రావడంతో అశేష భక్త జన సందోహంతో జాతర ప్రాంగణం కిక్కిరిసింది. శనివారం ప్రారంభమైన జాతర కు దారులన్నీ జాతర వైపే కదిలాయి. దీంతో ఒక్కసారిగా జాతరో జాతర అన్నట్టుగానే అనిపించింది. ప్రత్యేక అలంకరణలో శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి భక్తులకు దర్శనమిచ్చారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతూ దర్శనమిచ్చిన అనంతపురం గంగమ్మను భక్తులు కరుణించి కాపాడు అమ్మ అంటూ కదిలారు.

**ఊరూరా బోణాలుతో మొక్కులు చెల్లింపు**

కస్తూరి రాజు గారి పల్లె గ్రామం చాగల గుట్టపల్లె అమ్మవారు నీ అర్ధరాత్రి సమయంలో ఆరుబయట ఉంచారు. సాంప్రదాయ బద్ధంగా పళ్ళు కృష్ణారెడ్డి, రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులు మొదటి బోనంగా అమ్మవారికి జంతుబలులను సమర్పించారు. జాగారంకు తరలిన భక్తులు అమ్మవారికి కొబ్బరికాయలు కొడుతూ బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. పళ్ళు రఘునాథరెడ్డి మేనల్లుడు వాసు బోర్వెల్స్ నాని జాగారంలో ఆర్కెస్ట్రా ఏర్పాటు చేయడంతో జాగారంకు వచ్చిన భక్తులు సందడి చేశాలా ఉత్సాహంగా చిందులు వేశారు. భక్తులకు అదే గ్రామానికి చెందిన దాతలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తెల్లవారుజామున మూడు గంటలకు బయలుదేరిన అమ్మవారు అప్పలరాజు గారి పల్లె ,మర్లవాండ్ల పల్లె, మర్రిచెట్టు,చౌటుపల్లె గ్రామాల మీదుగా అత్యంత అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు సాగింది. ఈడిపల్లె గౌడ్లు కళ్ళు సాంగ్యంతో అమ్మవారిని ఆలయంలోకి తీసుకెళ్ళుతూ సంతానం కోసం వరపడిన మహిళలు మీదుగా అమ్మవారిని ఆలయంలోకి చేర్చారు.



వరపడిన మహిళలకు సిద్దుల పూజ అనంతరం సిద్దుల ప్రసాదమును అందజేసి భక్తులకు అమ్మవారి సర్వదర్శనాన్ని కల్పించారు. లక్షలాది మంది భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణంతో పాటు క్యూ లైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. లక్కిరెడ్డిపల్లె జర్నలిస్టులతో పాటు మానవతా స్వచ్ఛంద సంస్థ, రాముడు యువసేన ఆధ్వర్యంలోనూ నీళ్ల ప్యాకెట్లు మజ్జిగ ప్యాకెట్లు నీళ్ల బాటలో పంపిణీ చేసి ఒకింత భక్తుల దాహార్తిని తీర్చడంలో ప్రధాన పాత్ర పోషించారు. చాందిని , కుంకుమ బండ్లు భక్తులను ఆకర్షింప చేశాయి. జాతరలో ఏర్పాటుచేసిన చెక్కభజన, కోలాటం, ఆర్కెస్ట్రా, జబర్దస్త్, రేలారే రేలా వంటి సాంస్కృతిక కార్యక్రమాలు యువతను ఉర్రూతలూగించాయి. ఈ సంవత్సరం రూ. 300 దర్శనాన్ని ఏర్పాటు చేయడంతో విఐపి, వీఐపీల వారికి సులభతరంగా అమ్మవారి దర్శనం కలిగినట్లు అయింది. కానాల గంగిరెడ్డి జాతరలో వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో పలువురు గంగిరెడ్డిని అభినందించారు. అమ్మవారి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో దాత గంగిరెడ్డి సహకారం మరువలేనిదని ప్రత్యేక అధికారి శ్రీనివాసులు , మదన్మోహన్, పూజారి చెల్లు గంగరాజు లు అభినందించారు. జాతరలో ఎన్నడు లేనంత విధంగా మిఠాయి ఆంగల్లు ,శీతల పానీయాలు దుకాణాలు తో పాటు చెరుకుల బండ్లు ఎక్కువగా కనిపించాయి. తెలంగాణ డప్పు వాయిద్యం తో అమ్మవారి ఊరేగింపులో ఆకర్షణగా నిలిచింది. బాణాసంచా ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో ఎన్నడూ లేని విధంగా సాగింది. డి.ఎస్.పి కృష్ణమోహన్ ,లక్కిరెడ్డిపల్లె సిఐ కొండారెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎస్సై రవీంద్రబాబులు ముందస్తుగా ఎక్కడికక్కడ ట్రాఫిక్కు అంతరాయం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో ఇబ్బందులు తలెత్తకుండా చూశారు. ఎండలుగా తీవ్రత అధికంగా ఉండడంతో పాటు, వర్షాభావం ఏర్పడడంతో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు 25 ట్యాంకర్లన్న ఏర్పాటు చేసి భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. 32 సీసీ కెమెరాలు నిఘాలో జాతరను పోలీసులు పర్యవేక్షణ చేపడుతూ ఎక్కడికక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు.

**వైభవంగా బండలాగుడు పోటీలు : మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి**

లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గంగమ్మ జాతరలో ఏర్పాటుచేసిన బండలాగ పోటీలను శనివారం రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగమ్మ జాతరలో బండలాగ పోటీలు ప్రాచీన సాంప్రదాయమని ఈ సాంప్రదాయాన్ని ప్రతి ఒక్కరు కొనసాగించాలన్నారు .ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఎద్దుల తో బండలాగు పోటీలను ఉత్సాహంగా ప్రారంభించారు .మొదటి బహుమతి రూ.1 లక్ష రెండో బహుమతి రూ.80000 మూడో బహుమతి రూ. 60000 నాలుగో బహుమతి రూ. 40,000 గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేయనున్నారు .ఈ బండలాగు పోటీలకు వందలాది మంది ప్రజలు తిలకించేందుకు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# వ్యవసాయానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

## జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** వ్యవసాయం ,గ్రామీణ శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా లీడ్ మేనేజర్ ఆంజనేయులు తెలిపారు. శనివారం రాయచోటి పట్టణం లోని ఎన్జీవో హాలులో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పోస్ట్ బడ్జెట్ వెబినార్ వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలైన కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా వ్యవసాయ రుణ సదుపాయ కల్పన, నాలుగు శాతం సవరించిన వడ్డీ రాయితీ పథకం ద్వారా వ్యవసాయ రుణాలను రైతులకు అందుబాటులోకి తేవడం, రూ. 2 లక్షల బంధన్ రహిత రుణం, వ్యవసాయం ఉద్యానవనం పశుసంవర్ధకం మత్స్య పరిశ్రమల కోసం రుణ పరిమితిని రూ.3 లక్షల నుంచి 5 లక్షలకు పెంపు, వ్యవసాయ స్వల్పకాలిక రుణం 2029-30 నాటికి రూ.20లక్షలకోట్లకు చేరుకోవాలని లక్ష్యం తదితరాలపై ప్రధానమంత్రి వర్చువల్ గా కార్యక్రమంలో వివరించడం జరిగింది. అలాగే నాబార్డ్, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సందేశాలను రైతులకు వివరించారు. ఈ వర్చువల్ సమావేశాన్ని తెలుగులో ఎల్డీఎం రైతులకు వివరించారు.అనంతరం జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రైతులు తక్కువ వడ్డీతో రుణాలు పొందే అవకాశం కలిగి, వ్యవసాయం అనుబంధ రంగాలలో పెట్టుబడులు పెంచుకోవడానికి సహాయ పడతాయన్నారు. అంతేకాక ఎటువంటి హామీ లేకుండా రూ.2 లక్షల వరకు పంట రుణాలు పొందడం, రాయితీ కలిగిన పంట రుణాల పరిమితిని 3 లక్షల నుంచి 5లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందన్నారు. పంట రుణాలు కాకుండా పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ, చేపల పెంపకం లకు కిసాన్ క్రెడిట్ కార్డు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు చీఫ్‌మేనేజర్‌కెసతీష్‌బాబు,అసిస్టెంట్ ఎల్డిఎం వన్నూరు భాష, నాబార్డు, ఆర్బిఐప్రతినిధులు,రైతులు,ఎన్జీవో సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం కళాశాలలో మహిళల ఆరోగ్యంపై ఫెమి9 వారి అవగాహన సదస్సు

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని అంగళ్లు సమీపంలో గల విశ్వం ఇంజనీరింగ్ కళాశాల శనివారం వరకు ఫెమి9 ఆధ్వర్యంలో మహిళా విద్యార్థుల ఆరోగ్యం,వారు నెలనెల అనుసరించవలసిన విధానాలు,ఆరోగ్య జాగ్రత్తలు అంశంపై మిస్టర్ అనంత్ కే.జయశ్రీ పాల్గొని ఇంజనీరింగ్ విద్యార్థుల అందరికీ హ్యాపీ పిరియడ్స్ మరియు హెల్తీ ఇటురస్ అనే అంశంపై అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ మొదటిగా ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలని ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కృష్ణవేణి తెలియజేశారు.



# ఏపీ బడ్జెట్ -2025 క్రిస్టియన్ మైనారిటీలకు అధిక నిధులు కేటాయింపు

## - గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనాసి జాన్ బాబు హర్షం





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా క్రైస్తవ మైనారిటీలకు బడ్జెట్లో పెద్దపీట వేస్తూ నిధులు కేటాయించడంపై అన్నమయ్య జిల్లా గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు,టిడిపి క్రిస్టియన్ సెల్ జిల్లా నాయకులు బోనాసి జాన్ బాబు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్ -2025లో కేటాయించిన నిధులపై క్రైస్తవులందరూ చాలా సంతోషంగా వున్నారన్నారు.ఈ కేటాయింపుల వలన ఆర్థికంగా నిలదొక్కుకొని నిలబడడానికి తోడ్పాటు ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.లక్ష 48 కోట్ల 95 లక్షల 80వేల రూపాయలు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం క్రైస్తవులకు బడ్జెటులో నిధులు కేటాయించడం జరిగిందని వివరించారు.అలాగే క్రైస్తవుల అభివృద్ధికి సూపర్ సిక్స్ పథకాలు అమలు పరచడం చాలా అభినందనీయని పేర్కొన్నారు.క్రైస్తవుల పుణ్యక్షేత్రమైన జెరూసలేము యాత్రకు,పాస్టర్లకు గౌరవేతనం,క్రైస్తవ విద్యార్థులకు ఉపకార వేతనాలు,సబ్సిడీ రుణాలు, దీపం పథకం మంజూరు,క్రైస్తవ క్రిస్టియన్ భవనాలకు నిధులు ఉపయోగించుకోవడానికి తోడ్పాటును అందించడం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది.ఇందుకుగాను కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కు,మంత్రినారాలోకేష్,మదనపల్లిఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషాకు కృతజ్ఞతలు తెలియజేశారు.గత ప్రభుత్వం కేవలం మాటలు మాత్రమే చెప్పి క్రైస్తవ అభివృద్ధిని విస్మరించిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ పాస్టర్లు పాల్గొన్నారు.

# ది మదనపల్లి కోపరేటివ్ టౌన్ బ్యాంకు ద్వారా విరివిగా రుణాలు

## - 100 కోట్ల డిపాజిట్ల సేకరణ లక్ష్యం పూర్తిచేస్తాం - టౌన్ బ్యాంకు ఛైర్మెన్ నాదెళ్ల విద్యాసాగర్ స్పష్టం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జాతీయ బ్యాంకులకు ధీటుగా ది మదనపల్లి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో రుణాలు మంజూరు చేయడం జరుగు తోందని టౌన్ బ్యాంకు ఛైర్మెన్ నాదెళ్ల విద్యాసాగర్ అన్నారు.శనివారం స్థానిక టౌన్ బ్యాంకు నందు బ్యాంకు వైస్ ఛైర్మన్లు మరియు డైరెక్టర్లతో కలసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం టౌన్ బ్యాంకు నందు 160 కోట్ల రూపాయిల లావాదేవిలు నడుస్తున్నాయన్ని వివరించారు.పుర ప్రజలు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొవాలని పిలుపునిచ్చారు.ఈ ఏడాదికి ది మదనపల్లి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకొన్న సందర్భంగా ఏప్రిల్ లేదా మే నెలలో శత సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే 100 కోట్ల డిపాజిట్ల సేకరణ లక్ష్యాన్ని పూర్తి చేయడానికి ప్రజలంతా బ్యాంకులో డిపాజిట్లు చేయాలని కోరారు.ప్రస్తుతం బ్యాంకులో మార్ట్ గేజ్ రుణాలు,ఇంటి నిర్మాణానికి రుణాలు,ఓవర్ డ్రాఫ్ట్ రుణాలు,ఫిక్స్ డ్ డిపాజిట్ రుణాలు,సేవింగ్స్ డిపాజిట్, రికరింగ్ డిపాజిట్,కరెంట్ డిపాజిట్ రుణాలు బ్యాంకులో ప్రస్తుతం



90.54 కోట్లు వున్నాయిని తెలిపారు.బంగారు ఆభరణాల ఋణాలు 17.45 కోట్లు కొనసాగుతున్నాయన్నారు.బ్యాంకు వైస్ ఛైర్మన్,డైరెక్టర్లు సిబ్బంది సహకారంతో పురోభివృద్ధిలో కొనసాగుతోందని అందుకు సహకరించిన ఖాతాదారులు,సిబ్బందికి,ఖాతాదారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాగే సహాయ,సహకారాలు కొనసాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఈఓ పీవి ప్రసాద్,వైస్ ఛైర్మన్ భాస్కర్ మహర్షి,డైరెక్టర్లు శ్రీరామ రవికాంత్,ముక్తియార్ అలీ ఖాన్, సోమశేఖర్,నాదెళ్ల వెంకటేశ్వర ప్రసాద్, ఆర్.భాస్కర్, డి. నిరంజన్,అలీఖాన్,మేనేజర్ రవిచంద్రా రెడ్డిలు పాల్గొన్నారు.

# ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో సాంకేతిక ప్రసంగం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు రోడ్డులో గల ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో శనివారం బి.టెక్ ఈసీఈ మరియు ఈఈఈ విద్యార్థుల కోసం ఒక సాంకేతిక ప్రసంగాన్ని నిర్వహించింది.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్ బాబు,హెచ్‌ఓడి డాక్టర్ కె.వి.వర ప్రసాద్ మరియు అతిథి వక్తలుగా బెంగళూరులోని మెకోర్టా నుండి ఎం.పార్థసారథి,అసోసియేట్ డైరెక్టర్‌దినేష్‌రెడ్డిహార్డ్‌వేర్‌ఇంజనీర్ హాజంయ్యారు.ప్రిన్సిపాల్ స్పీకర్లను పరిచయం చేసి ఆటోమేషన్‌లో ఎలక్ట్రానిక్స్ పాత్రను హైలైట్ చేశారు.ఆటోమేషన్‌నువాస్తవంగా మార్చడంలో ఎంబెడెడ్ పరికరాలు, ఎలక్ట్రికల్ పరికరాలు ప్రాథమిక ప్రోగ్రామింగ్ పరిజ్ఞానం ఎలా కీలక పాత్ర పోషిస్తాయో వివరిస్తూ, పారిశ్రామిక ఆటోమే షన్ యొక్క ప్రాము ఖ్యతను వక్తలు నొక్కి చెప్పారు.కోర్ ఇంజనీరింగ్ శాఖలకు ఉద్యో గావకాశలు గురించి చెప్పారు. ఫ్యాకల్టీ సభ్యులు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. చివరగా డాక్టర్ కె.వి.వర ప్రసాద్, యాజమాన్యంకు డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

# యజ్ఞంలా క్యాన్సర్ బాధితులకు ఉచిత విగ్గుల పంపిణీ

## - హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి ముఖ్య కేంద్రంగా రక్తదానం,ఫుడ్ బ్యాంక్స్, సానిటరి ప్యాడ్ బ్యాంక్స్,బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలతోపాటు క్యాన్సర్ భాదితులకు మానసికంగా అయిన తోడుగా నిలవాలనే గొప్ప ఆశయంతో హెల్పింగ్ మైండ్స్ హెయిర్ డోనేషన్ కార్యక్రమంలో భాగంగా ములకలచెరువుకు చెందిన పవన్ ధర్మాపత్నీ భవాని హెల్పింగ్ మైండ్స్ కార్యాలయానికి విచ్చేసి క్యాన్సర్ బాధితుల కోసం కేశాలు దానం చేసి ఆదర్శంగా నిలిచింది.కేశాలు దానం చేసిన భవానికు ప్రశంసా పత్రంతో పాటు పూలమొక్క బహుకరించి హెల్పింగ్ మైండ్స్ బృందం అభినందించింది.ఈ సందర్భంగా అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ తమ సంస్థ సేవలను విస్తృతం చేస్తూ క్యాన్సర్ బాధితులకు ఉచితంగా విగ్గులు తమ సంస్థ ఉచితంగా పంపిణీ చేసి వారి వివరాలు గోప్యంగా ఉంచుతున్నట్లు తెలిపారు.కేశాల దానంలో ఇప్పటికి 68 మంది కేశాలు దానం చేశారని,కేశాలు దానం చేస్తున్న మహిళలు, చిన్నారులు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌మైండ్స్‌సభ్యులుకిరణ్,హర్ష, స్టూడియో లెవెన్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.




# స్మశాన వాటిక విషయమై సూపర్డెంట్‌కు విన్నపం

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలం అగ్రహారం పంచాయతీ కమ్మ మిట్టపల్లి దళితవాడ స్మశాన వాటిక విషయంగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలోసూపర్డెంట్‌రాజేశ్వరికి అఖిల భారత మాల సంఘాల జేఏసీ ఉమ్మడి జిల్లాఅధ్యక్షులుగుర్రంనారాయణ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ భీమేశ్వర రావు కి అఖిలభారత మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పీలేరు మండలం నాయకులు వి.శివ నందన్ తహ సీల్దార్‌కి స్మశాన వాటిక విషయముపై గతంలో అర్జీఇవ్వడం జరిగింది.కానీ తహసీల్దార్ స్మశాన వాటిక విషయంపై ఎంపీడీవోకి సిఫార్సు చేయడం జరిగింది కానీ ఎంపీడీవో ఇంతవరకు స్మశాన వాటిక విషయమై ఎటువంటి చర్య చూపలేదు. కావున వెంటనే కమ్మమిట్టపల్లి స్మశాన వాటిక మంజూరు చేయాలని ఎంపీడీవో శివ శంకర్ అందుబాటులో లేని కారణంగా సూపర్డెంట్ రాజేశ్వరికి గతంలో తహసీల్దార్ స్మశాన వాటిక సిఫార్సు చేసిన లెటర్‌ను అందజేశారు. కావున స్మశాన వాటిక విషయంపై తగు చర్యలు తీసుకోవాలని విన్నవించుకు న్నారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత మాల సంఘాల జేఏసీ చిత్తూరు అన్నమయ్య జిల్లాల అధ్యక్షులు గుర్రం నారాయణ, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులుమద్దెల.అమృత్‌తేజ, ఏబీఎమ్ ఎస్ జేఏసీ జిల్లా నాయకులు మద్దెల రమేష్ , ఏబీఎమ్ఎస్ మండల కమిటీ సభ్యులు మల్లేపల్లి రామచంద్రయ్య, గోపి, వినోద్, మురగ ,రాజకుమార్ తదిరులు పాల్గొన్నారు



# అభివృద్ధి,సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ఎజెండా

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం – పట్టణంలో రూ.1.66 కోట్లతో సిసి రోడ్లు,డ్రైనేజీల నిర్మాణానికి భూమిపూజ





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి మున్సిపల్ పరిధిలోని సిద్ధమ్మలేఅవుట్,పిఅండ్‌టికాలనీ,సొసైటీ కాలనీ,ప్రశాంత్ నగర్,రెడ్డప్ప నాయుడు కాలనీలలో ఒక కోటి 66 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు,డ్రైనేజీల నిర్మాణం కోసం శనివారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల,చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు,తెలుగుదేశం పార్టీ వార్డు ఇన్చార్జిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధికి నోచుకోని మున్సిపల్ పరిధిలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల వ్యవధిలోనే నాలుగు కోట్ల రూపాయలకుపైగా నిధులను వెచ్చించి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు,రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడుతామని స్పష్టం చేశారు.తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రతి నెల ఒకటో తేదీ లబ్ధిదారుని ఇంటి వద్దకే వెళ్లి అందించే ప్రక్రియ కొనసాగుతుందని నేడు 25 మంది లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పెన్షన్లను అందివ్వడం తెలుగుదేశం ప్రభుత్వ గొప్పతనమన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రేణుక, జనసేన రీజనల్ కో–ఆర్డినేటర్ దారం అనిత,తెలుగుదేశం నాయకులు నవీన్ చౌదరి, భాస్కర్, షంషీర్,బాలు ముసలికుంట నాగయ్య, పద్మమ్మ, జాఫర్ న్నిషా,తమ్మిశెట్టి రామకృష్ణ,రాధా,పులి మహాలక్ష్మి,జంగాల వెంకట రమణ,రైస్‌మిల్‌శశికుమార్,రంగస్వామినాయుడు,సహదేవ నాయుడు, మాజీ కౌన్సిలర్ బాబ్జి, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు జాన్ బాబు, జెసిబిఈశ్వర్‌నాయుడు,జీవినాయుడు,విజయమ్మ,నాగమణి, పూలకుంట్లహరిబాబు,పెద్దసంఖ్యలోతెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల త్యాగఫలమే ఎస్.సి వర్గీకరణ

ఎం.ఎస్.పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్ర



**కురబలకోట మేజర్‌న్యూస్ :** మర్చి 1న మాదిగ అమర వీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక కొండా ఎస్టేటులోఎం.ఎస్.పి,ఎం.ఆర్.పి.ఎస్ మండల కమిటీల ఆధ్వర్యంలో జరిగిన సంస్మరణ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్ అమర వీరులచిత్రపటాలకుపూలమాలలువేసి కొవ్వొత్తులు వెలిగించి మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం.ఎస్.పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్ర బాబు మాదిగ మాట్లా డుతూ ఆధునిక భారత దేశంలో స్వాతంత్రోద్యమం తర్వాత 30 సంవత్సరాల సుదీర్ఘ శాంతి యుతఉద్యమాన్నినడిపి విజయంమం దకృష్ణ మాదిగ నాయ కత్వంలో ఒక్క ఆర్.పి.ఎస్ సాధ్యమైంద న్నారు.మాదిగ అమర వీరుల పునాదుల మీదనే ఎస్.సి వర్గీకరణ ఉద్యమం విజయం సాధిం చిందని కొనియాడారు. గాంధీపురం వాసు,ఎం.ఆర్. పి.ఎస్ రమణ, ఈశ్వరయ్య, ప్రతాప్,సుధా కర, కురబలకోట సుధాకరఎం.పెద్దఎత్తునఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంటనే కోదండ రామాలయాన్ని అభివృద్ధి చేయాలి

**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలంగా పేరొందిన ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం రాష్ట్ర విభజన అనంతరం టీటీడీలోకి విలీనమైన తర్వాత రామాలయ అభివృద్ధి నిమిత్తం అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 100 కోట్లు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పట్టాలను టీటీడీకి ఇవ్వడం జరిగింది.ఈ నేపథ్యంలో కోదండరామాలయ అభివృద్ధి పరంపరకు ముఖ్యమంత్రి ఒక ప్లాన్ వేసి జె ఎస్ వి ప్రసాద్ అధికారిని నియమించారు. ఈ నేపథ్యంలో శ్రీరామనవమి ఉత్సవాలు సమీపిస్తున్న తరుణంలో టీటీడీ ఆధ్వర్యంలో గుత్తేదారులు నిర్వహించే శ్రీ కోదండ రామాలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణ నిమిత్తం శనివారం టీటీడీ ఈవో శ్యామల రావు, జేఈవో వీరబ్రహ్మం ఒంటిమిట్టకు వచ్చిన తరుణంలో రామాలయాన్ని అభివృద్ధి చేయాలంటూ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు టీటీడీ ఈవోకు వినతి



పత్రంసమర్పించారు.శ్రీ కోదండ రామాలయాన్ని సందర్శించే భక్తులకు అన్ని మౌలిక సౌకర్యాలుకల్పించాలని,ఒంటిమిట్ట చెరువులో 108 అడుగుల జాంబవంతుని విగ్రహాన్ని నిర్మించాలని, చెరువు ట్యాంక్ బండ్ నిర్మాణం, బోటింగ్ షికారు, ఆలయ గర్భగుడి నుంచి కళ్యాణమంటపం వరకు విస్తరణ, అవుట్ పోలీస్ స్టేషన్ నుంచి రైల్వే స్టేషన్ గుట్టవరకు హైవే లెవెల్ పనులు, సుబ్బారావు గారి కొండచుట్టు చెట్ల పెంపకం విద్యుత్ అలంకరణ,1520/2సి సర్వే నెంబర్ల లో ఆక్రమణకుగురైన 21 సెంట్లు స్థల స్వాధీనం, స్వామివారు పార్వేటకు వెళ్లే దారిలో స్వాధీనం చేసుకున్న స్థలము టీటీడీ స్వాధీనం చేసుకోవడంవాటిపైటీటీడీ దృష్టి సారించాలని వినతిపత్రంలోవారుపేర్కొన్నారు. అదేవిధంగా ఆలయానికి వచ్చే భక్తుల వెయిటింగ్ హాల్ వద్ద కిరాణా షాప్ పెట్టి ఉన్నారని టీటీడీ వారు స్పందించి ఆ దుకాణాన్ని తొలగించలేని పక్షంలో చాలా కిరాణా షాపులు స్థాపించే అవకాశం ఉందని కావున టిటిడి స్పందించి ఆ దుకాణాన్ని అత్యంత త్వరగా తొలగించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కోదండరామునిబ్రహ్మోత్సవాల సందర్భంలో రాష్ట్రం నలుమూలల నుంచి ఒకటి రెండు బస్సులను ఒంటిమిట్ట వరకు ఆర్టీసీ బస్సులను నడపాలంటూ శ్రీ కోదండరామస్వామి పురాతన చరిత్రను టీటీడీ నలు దిశల వ్యాపింప చేయాలంటూ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల. నరసింహారెడ్డి ,కాంట్రాక్టర్ వెంకటరమణ, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, మౌలాలి, కత్తి. చంద్ర, శీను ,వెంకటయ్య ,రోశయ్య, కట్ట. యానాలయ్య, తదితరులు ఉన్నారు.

# అర్హుల అందరికీ పెన్షన్ల పంపిణీ

**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లె మండలంలో పలు గ్రామాలలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తలపెట్టిన వృద్ధాప్య పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వివిధ రకాల శాఖల ప్రభుత్వ అధికారులతో కలిసి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, పెన్షన్ క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులకు అందు



తుందంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం యొక్క సమర్థతతో పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు జనసేన, కూటమి శ్రేణులు స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సృజనాత్మకత వెలికితీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు

– సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ మరియు వినూత్న ఆలోచనలపై సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.ముని గోపాలకృష్ణ ప్రశంసించారు.శనివారం స్థానిక జిఆర్టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు విద్యార్థులు సైన్స్ పెయిరులో ప్రదర్శించిన నమూనాలను పరిశీలించి వాటిఆవశ్యకత గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను చాటి చెప్పేలా ఏర్పాటు చేసిన నమూనాలను హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు తేజ శ్రీ,కో–ఆర్డినేటర్ జగన్మోహన్,ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ నాయకులు గురునారాయణ చారి కృష్ణమూర్తిలతో కలిసి పరిశీలించారు.ఇందులో ఫ్యాక్టరీల నుంచి వెలువడే వాయు కాలుష్యం నమూనా ఏర్పాటు చేసిన వై.ఇందుమతి, బి.చైత్ర,అక్షయలు మొదటి స్థానంలోను,ఎస్.మోక్షిత ప్రియ,పి.లిహస్, కౌశల్ లకు ద్వితీయ స్థానం,అప్సాన,బృందావని,గీతా మాధురి పూజితలనుతృతీయస్థానానికిఎంపికచేసిబహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఎన్.మునిగోపాలకృష్ణ మాట్లా డుతూ వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను చాటి చెప్పడానికి దోహదపడుతుందన్నారు.విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాలను వెలికితీసి భావితరాలకు చాటి చెప్ప డానికి ఇలాంటి ప్రదర్శనలను మరింత ముందుకు



తీసుకు వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ వర్త మానకాలంలో వాటి ప్రాముఖ్యతను చాటి చెప్పేలా ఉన్నాయన్నారు.అనంతరం పాఠశాల కో–ఆర్డినేటర్ జగన్మోహన్ మాట్లాడుతూ విద్యార్థుల వినూత్న ఆలోచనలకు అద్దం పట్టే విధంగా సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.గురునారాయణ చారి కృష్ణమూర్తిలు మాట్లాడుతూ భావితరాలకు ఉపయో గపడే వినూత్న ఆలోచనలను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. హెచ్.ఎం.తేజశ్రీ మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలను గుర్తించే వేదికగా వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యాలయాల ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థచే నడుపబడుతున్న గురుకుల పాఠశాలల్లో 5వ తరగతికి 6, 7, 8 తరగతులలో మిగిలి ఉన్న సీట్లకు, జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి, డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని గ్యారంపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు అన్నమయ్య జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్. ఎం. చెన్నకేశవులు ఒక ప్రకటనలో కోరారు. అప్లికేషన్లు మార్చి 1వ తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు వెబ్సైట్ aprs.apcfss.in ను సంప్రదించి ఆన్లైన్లోనే దరఖాస్తు చేయవచ్చని తెలియజేశారు. ప్రతి పాఠశాల అర్హత సీట్ల వివరాలు, ప్రతి కళాశాల నందు ఇంటర్మీడియట్లో డిగ్రీ నందు ఉండే కోర్సులు వివరాలు, అర్హత మరియు సీట్ల వివరాలు వెబ్సైట్లో చూసుకోవచ్చని తెలియజేశారు.

# జ్యోతి కాలనీవాసులకు ప్లేట్లు గ్లాసులు వంట దినుసులు పంపిణీ

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని జ్యోతి కాలనీ వాసులకు అమెరికాలో ఉన్న సునీల్ రాజు అందించిన హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో శెట్టిగుంట జ్యోతి కాలనీ వాసులు 40 కుటుంబాలకు భోజనానికి సంబంధించిన ప్లేట్స్ ,గ్లాస్ లు వంట దినసులు స్వీట్స్ పంపిణీ చేసినట్లు కార్యనిర్వాకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు పివి రమణ ఎన్ శివరాజు టి సుబ్బారావు స్వర్ణలత డాక్టర్ సౌజన్య సురేష్ డి పి యం తదితరులు పాల్గొన్నారు.



# మన ప్రభుత్వం - మంచి ప్రభుత్వం

- దుబారా కంటే సంక్షేమమే ముఖ్యం - పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- సూపర్ సిక్స్ పథకాలను హామీలను నెరవేర్చే ప్రభుత్వం - చిగురుపాటి ధనుంజయ నాయుడు



**ఓబులవారిపల్లి,మేజర్న్యూస్ :** కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వ మని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు చిగురుపాటి ధనుం జయ నాయుడు తెలియజేశారు. శనివారం ఆయన పత్రికా విలేకరు లతో మాట్లాడుతూ పేదల సంక్షేమానికి, పేదల అభివృద్ధికి అహర్ని శలు కృషి చేస్తున్న ఇది మంచి ప్రభుత్వం అని ఆయన అన్నారు .సంక్షేమం ఒకవైపు అభివృద్ధి మరో వైపు కొనసాగిస్తూ, కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రాష్ట్రంలో ఎక్కడ మారుమూల ప్రాంతాలలో కూడా సిసి రోడ్లు లింక్ రోడ్లు ఏర్పాటు చేసి గ్రామాల అభివృద్ధి తో పాటు ప్రతి పేదవాడికి సంక్షేమపథకంఅందేలాసూపర్ శిక్ష పథకా లనుఅమలుపరు స్తుందని ఆయన తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం, సీఎం సహాయ నిధి ,రైతు భరోసా, ఇంటింటికి దీపం పథకం కింద ఉచిత గ్యాస్ పంపిణీ తదితర అభివృద్ధి పథకాలు తో పాటు అన్నా క్యాంటీన్ ద్వారా ఎంతో మంది పేదల ఆకలి తీరుస్తున్న కూటమి ప్రభుత్వం అని కొనియాడారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు 1 వ తేదీన అందిస్తున్న తీరు అద్భుతమని, రైల్వే కోడూరు నియోజకవర్గంలో కుడా చైర్మన్ టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానందరెడ్డి, ప్రభుత్వ విప్ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తూ రైల్వేకోడూరు నియోజకవర్గంలోఎన్నోఅభివృద్ధి కార్యక్రమా లు చేపడుతూ ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నార న్నారు.అలాగేఐదు మండ లాల్లోని నాయకులు, కార్యకర్తలు సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికి పరిష్కారం మార్గాలు చూపు తున్నారన్నారు. అదే విధంగా రూపా నందరెడ్డిసతీమణి వరలక్ష్మి ఎక్కడ ఎటువంటి కార్యక్రమాలు జరిగిన వారి ఆహ్వానం మేరకు కార్యక్రమా లకు హాజరై ప్రజా సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తున్నా రని ఆయన అభిప్రాయం వ్యక్తంచేశారు. అంతేకాకుండా నియోజ కవర్గ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు నియోజకవర్గ సమస్యలు తెలిపి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిం చాలని నిధులు కూడా మంజూరు చేయాలని పలుమార్లు వారితో సీఎం క్యాంప్ ఆఫీసులో చర్చించడం ఇలా ఎన్నో మంచి కార్యక్ర మాలుచేపడుతూప్రజలఆదరణపొందు తున్నా రనితెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగురుపాటి ధనుం జయ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి మహాకుంభాభిషేక మహోత్సవ వేడుకలు

- నేడు జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి రాక



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీవా సవి కన్యకా పరమేశ్వరి దేవి మహాకుంభాభిషేక మహోత్సవ వేడు కలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.రెండవ రోజైన వాసవీ కన్యకా పరమేశ్వరి అలయంలో ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య మహిళా సంఘం,ఆర్యవైశ్య మహిళా సంఘం మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు.ఆర్యవైశ్య సంఘం అధ్య క్షులు ఓం ప్రకాష్,కోశాధికారి సూరే గిరిధర్,కార్యదర్శులు దేవత సతీష్,జయం ప్రవీణ్ కుమార్,ఆర్యవైశ్యా యువజన సంఘం అధ్య క్షులు యల్లంపల్లి ప్రశాంత్,డిఎల్పి.గిరి,మువ్వల వెంకటేష్,ఆర్యవైశ్యా మహిళా సంఘం అధ్యక్షురాలు ఒలేటి లక్ష్మి,కోశాధికారి కుసుమ కుమారిలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులైన జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి,వైశ్యకుల గురువులు శ్రీశ్రీ రామనాశ్రమ మహాస్వామిజీ,శ్రీశ్రీశ్రీ సమర్ధ సద్గురు దర్గామాతాజీ దర్గా స్వామిజీల దివ్య ఆశీస్సులతో ఈ కార్యక్రమం ఎంతో వైభవంగా జరుగుతోందన్నారు.ఉదయం 7 గంటలకు సుప్రభాత సేవ,మహా గణపతి ప్రార్ధన,స్వస్తివాచనం,కళశస్థాపన, వేద పారాయణం,అగ్ని ప్రతిష్టా పూర్వక మహాగణపతి హెూమం,నవగ్రహ హెూమం, మృ త్యుంజయ హెూమం,నక్షత్ర శాంతి హెూమం,లఘు పూర్ణాహుతి, మహా మంగళ హారతి,తీర్ధ ప్రసాద వినియోగం సాయంత్రం 6 గంటలకు అనేక పూజా కార్యక్రమాలతోపాటు అష్టావదాన సేవ,మహా మంగళ హారతి,తీర్ధ ప్రసాద వినియోగం కార్యక్రమాలు నిర్వహిం చారు.అదేవిధంగా శ్రీకంచి కామకోటి పీఠాధిపతులైన జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వాముల అమృత హస్తములతో నేడుఅనగాఆదివారంఉదయం9.58 గంటలకు శుభమేష లగ్నమందు మహా కుంభాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించబడున న్నారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా టి.జి.వెంకటేష్ మాజీ రాజ్యసభ సభ్యులు,టి.జి.భరత్,ఏ.పి.రాష్ట్ర పరిశ్రమలు అండ్ వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమంత్రి,యం.షాజహాన్ బాషా శాసనసభ్యులు,దూండి రాకేష్,చైర్మెన్,ఏ.పి.ఆర్యవైశ్యవెల్ఫేర్డెవలప్మెంట్ కార్పోరేషన్, జి.భానుప్రకాష్ రెడ్డి,తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు ఇతర ప్రముఖులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు.కావున పట్టణ ప్రజలు,ఆర్యవైశ్య కుల బాంధవులు అధికసంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## నారమాను గంగమ్మ ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం

- కనుగొండ మద్దిరెడ్డి,పసుపులేటి చలపతి వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** మండలంలోని పొన్నిటీపాలెం పంచాయతీ, పనసమాకు లపల్లెలో నూతనంగా నిర్మిస్తున్న నారమాను గంగమ్మ ఆలయ నిర్మాణానికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని తంబళ్లపల్లి మల్లయ్యకొండ మాజీ చైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి, కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతిలు స్పష్టం చేశారు. గ్రామస్తులు,ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వా నం మేరకు శనివారం వారు ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారమాను గంగమ్మ ఆలయాన్ని అదునాతన హంగులతో ఎంతో అద్భు తంగా నిర్మిస్తున్నారని కితాబు నిచ్చారు.ఆలయ కమిటీ కృషితో నిర్మాణం శరవేగంగా జరుగు తోందన్నారు.ఆలయ నిర్మాణం,అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అమ్మవారి ఆశీస్సులతో ఆలయ నిర్మాణం దిగ్విజయంగా పూర్తి కావాలని వారు ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో బివైఎస్ పునీత్,గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు

**రామాపురం మేజర్ న్యూస్:** మండలపరిధిలోనిస్థానిక ఆదర్శ పాఠశాలలో మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్ష కేంద్రానికి పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు. కస్తూరిబా బాలికలవిద్యార్థులుఆదర్శపాఠశాల విద్యా ర్థులుఆదర్శ కళాశాలల విద్యార్థులు హాజరు అయ్యారని పరీక్షలుప్రశాంతంగా జరిగాయని కళాశాలప్రిన్సిపాల్చీఫ్శ్యామల దేవి తెలి పారు. ఈ పరీక్షకు 171 మంది గాను 161 మంది పరీక్షలకు హాజరయ్యారని మిగిలిన 10 మంది గైరాజరైనట్లు ఆమె తెలిపారు.

## విజయవంతంగా మెగా రక్తదాన శిబిరం



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రం కే ఏం వీధి నందు ప్రముఖ సంఘ సేవకుడు డా.సయ్యద్ అహ్మద్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తను మాట్లాడుతూరక్త కొరత చాలా అధికంగా ఉందని, అందుకోసమే రక్తదానం ఏర్పాటు చేయవలసి వచ్చిందని, ఇందులో 30 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారని మరియు తను కూడా ఈ శిభిరం లో 59వ సారి రక్తదానం చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి సుండుపల్లి మండల ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ రక్తదాన కార్యక్రమం చేయడం చాలా అభినందనీయమని, రక్తదానం చేసిన రక్త దాతలందరికీ ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు హరికృష్ణ అయ్యర్, ఇమామ్ ముజీబుర్రహ్మాన్, ముహమ్మద్ అలి, అభిషేక్,రమేష్కత్తి,భూపతి, జగిలి ఓబులేసు, మజహర్, సల్మాన్, ఉమర్, ప్రసాద్, అరుణ్, నవాజ్ క్రిష్, యూసుఫ్, ఫజల్, బాషా, శివ, ఆఫ్తాబ్, అబ్బాస్, గణేష్, ప్రవీణ్, సురేష్, వసీమ్, దీపా బ్లడ్ బ్యాంక్ చైర్మన్ శివ శంకర్ రెడ్డి, సిబ్బంది నాయక్, వెంకట్, నరేష్, సులోచన,అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీల కోసం సూపర్ బడ్జెట్

పోతు గుంట రమేష్ నాయుడు



**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేట లోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల నెరవేర్చడం కోసం సూపర్ బడ్జెట్ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందులో భాగంగా నేడు బడ్జెట్లో సూపర్ సిక్స్ హామీలు అమలు కోసం పూర్తిస్థాయి కేటాయింపులు చేసింది.బడ్జెట్ లో కూటమి సంక్షేమానికి పెద్ద పీట వేసింది.బీసీల సంక్షేమానికి బడ్జెట్ లో రూ. 47,456 కోట్లు కేటాయించింది.విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ బడ్జెట్లో పాఠశాల విద్యకు 31,805 కోట్లు కేటాయింపులు.. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి-రూ.18,848 కోట్లు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం - రూ.3,486 కోట్లుజల్జీవన్ మిషన్ - రూ.2,800 కోట్లు2025 -26 ఆర్థిక సంవత్సరం లో ఆరోగ్యం వైద్యవిద్య కు పెద్దపీట వేసి ప్రజారోగ్యం ప్రాధాన్యతను తెలిపిన ఎన్డీయే ప్రభుత్వం రూ. 19265 కోట్ల కేటాయింపు. మొత్తం బడ్జెట్ లో 5.98%గత సంవత్సరంతో పోలిస్తే రూ.805 కోట్లు (4%) అదనం. 2023-24తో పోలిస్తే ఏకంగా రూ. 4340 కోట్లు (29%) అదనం.మూలధన వ్యయానికి రూ. 2075 కోట్లు. 2023-24 తో పోలిస్తే రెట్టింపు, 1420 కోట్లు అదనం.తల్లికి వందన%శీ% కు 9407 కోట్లు కేటాయింపు. అన్నదాత సుఖీభవ కు 6300 కోట్లు కేటాయింపు దీపం పథకం ద్వారా లబ్ధిదారులకు 2601 కోట్లు కేటాయింపు ప్రతినెల అవతాతలకు ఇచ్చే పెన్షన్ దార్ల సంక్షేమానికి 27518 కోట్లు కేటాయింపు చేయడం జరిగింది గత ప్రభుత్వం పూర్తిగా రాష్ట్రాన్ని అధిక పాతాళా నికి నెట్టి అన్ని రంగాల్లో అప్పులు చేసి అభివృద్ధి చేయక పోయినా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు రాష్ట్ర బడ్జెట్లో మంచి కేటాయింపులు జరగడం ఇది శుభ పరిణామం రాబోయే రోజుల్లో ఇంకా అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక ఇంకా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలకు ఇది నాందిగా ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి పట్టణ అధ్యక్షులు వి.వి రమణ పట్టణ ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాసులు పట్టణ ఉపాధ్యక్షులు జికే నాగరాజు రమణారెడ్డి ఓబీసీ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి చిన్నయ్య బిజెపి నాయకులు సుబ్రమణ్యం ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్‌లో దేవోప్స్ టూల్స్ అనే అంశంపై హాండ్స్ ఆన్ వర్కుషాప్




**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగం వారు కళాశాల మిట్స్ ఐఎస్ టిఈ స్టూడెంట్స్ చాప్టర్ వారి సహకారంతో మాస్టరింగ్ క్లౌడ్ అండ్ దేవోప్స్ టూల్స్ అనే అంశంపై శనివారం రెండురోజుల హాండ్స్ ఆన్ వర్కుషాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నైకి చెందిన ఏ.ప్రకాష్,సీనియర్ దేవోప్స్ ఇంజనీర్,(కేఎల్ఏ-టెంకార్ సాఫ్ట్వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏ.ప్రకాష్ మాట్లాడుతూ నేటి వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రపంచంలో,విద్యార్థులు విద్యావేత్తలను దాటి,అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను అన్వేషించాలన్నారు.అలానే కంపెనీలు సాఫ్ట్వేర్ మరియు సేవలను వేగంగా మరింత సమర్ధవంతంగా మరియు తక్కువ లోపాలతో అందించడానికి నిరంతరం ఒత్తిడికి గురవుతున్నాయి.డెవలప్‌మెంట్ మరియు ఆపరేషన్స్‌కు ఉద్దేశించిన (దేవ్ ఆప్స్) విధానం,ఈ డిమాండ్‌లను తీర్చడానికి ఒక క్లిష్టమైన పరిష్కారంగా ఉద్భవించిందన్నారు.సాఫ్ట్వేర్ డెవలప్‌మెంట్‌ను (ఐటీ) కార్యకలాపాలతో కలపడం వేగంగా మరింత విశ్వసనీయమైన ఉత్పత్తి డెలివరీని ఈ డెవోప్స్ అనుమతిస్తుందన్నారు.అనేక కంపెనీలు,టెక్ దిగ్గజాల నుండి చిన్న స్టార్టప్‌ల వరకు,పోటీతత్వాన్ని పొందేందుకు (దేవ్ ఆప్స్) డెవోప్స్ ను స్వీకరించాయని,అమెజాన్,నెట్ఫ్లిక్ మరియు ఫేస్బుక్ వంటి ప్రముఖ సంస్థలు తమ సాఫ్ట్వేర్ డెలివరీ పైప్‌లైన్‌లను (డెవోప్స్) ప్రాక్టీస్‌ల చుట్టూ నిర్మించాయని,వాటిని రోజుకు అనేక సార్లు అప్‌డేట్‌లను విడుదల చేయడానికి,కస్టమర్ ఫీడ్‌బ్యాక్‌కు అనుగుణంగా మరియు స్కేల్ ఆపరేషన్‌లను త్వరితగతిన చేయడానికి అనుమతిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథమ్,విభాగాధిపతి డాక్టర్ చొక్కనాథన్,మిట్స్ ఐ.ఎస్.టి.ఈ కో-ఆర్డినేటర్ కె.మహమ్మద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రస్తుత పాలనలో హామీలు ఒత్తుత్తివే



### వెలకచర్ల శివ ప్రసాద్ రెడ్డి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుటి నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రజలకు చెవిలో పూలు పెట్టి హామీలను తుస్ చేస్తున్నారని అన్నమయ్య జిల్లా యూత్ వైసీపీ జిల్లా యూత్ ప్రెసిడెంట్ వెలకచర్ల శివారెడ్డి అన్నారు. శనివారం సాయంకాలం వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రికార్డు స్థాయిలో మూడు లక్షల ఇరువై రెండు వేల కోట్లు ఉన్నప్పుడు ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటే అమలు చేయలేదని దీనిపై రాష్ట్ర ప్రజలు పలు రకాల విమర్శలను చేస్తున్నారని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉఎ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు తెలుసుకోవాలని ఆయన అన్నారు. బాబు వస్తే జాబ్ వస్తుందని జాబు క్యాలెండర్ నారా లోకేష్ జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేస్తామని చెప్పి మొదటి సంతకం రాష్ట్ర ముఖ్యమంత్రి డీఎస్సీపై చేస్తానని చెప్పి సంతకం చేసి ఇంతవరకు నిరుద్యోగులకు కుచ్చుటోపి పెట్టడం బాబు నైజం అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఎటువంటి హామీలు నెరవేర్చలేదని రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వంపై అసంతృప్తితో రగులుతున్నారని ఆయన అన్నారు. అయితే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉద్యోగాలు ఇవ్వకుంటే కాలర్ పట్టుకుని అడగమని చెప్పి మరి ఎవరి కాలర్ పట్టుకోవాలో అర్థం కాని స్థితిలో నిరుద్యోగులు ఉన్నారని అయితే నారా లోకేష్ ఇచ్చిన హామీకి వత్తాసు పలికిన పవన్ కళ్యాణ్ ప్రస్తుతం నిరుద్యోగులకు ఏమి బదులిస్తారో చూడాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ప్రస్తుతం అయిదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలను నిరుద్యోగులకు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వకపోవడం ఎంతవరకు నిరుద్యోగులకు మూడు వేల రూపాయల నిరుద్యోగులకు భృతి కూడా ఇవ్వలేదని ఆయన అన్నారు. నిరుద్యోగుల విషయంలో ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎటువంటి హామీలు లేనే లేవని ఇటువంటి మాయమాటలతో కూటమి ప్రభుత్వం ఒత్తుత్తి హామీలతో కాలయాపన చేస్తుందని వెలకచర్ల శివ ప్రసాద్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి రెడ్డయ్య కోటేశ్వర్ రెడ్డి వైఎస్ నాయుడు నటరాజ ప్రశాంత్ సునీల్ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు పిలుపు మేరకుభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతజయంతి ఉత్సవాలు ఈ నెల 9వ తేదీన అన్నమయ్య జిల్లా తంబాలపల్లి నియోజకవర్గం బి కొత్తకోట పట్టణం నందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరాలకి అడుగెడుతున్న సందర్భంగా శత జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నామని రాయచోటి సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం సుమిత్రమ్మ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ ఈ శతజయంతి ఉత్సవానికి సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ శాసనసభ్యులు కే రామకృష్ణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వారికి సభ్యులు పి హరినాథ్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు సిపిఐ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి చిన్నం పెంచలయ్య వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపు కృష్ణప్ప హాజరవుతారని అన్నమయ్య జిల్లాలో ఉన్నటువంటి సిపిఐ అనుబంధ సంఘాలు కార్మికులు కర్షకులు యువకులు విద్యార్థి మహిళలు కవులు కళాకారులు మేధావులు అభిమానులు హాజరై జయప్రదం చేయాలని అలాగే 9 వ తేదీన ఉదయం 11 గంటలకు రెపరెపలాడే ఎర్రజెండాలతో జ్యోతి బస్టాండ్ నుంచి మహా ప్రదర్శన ప్రారంభమై దిగవ బస్టాండు బైపాస్ రోడ్ పిటిఎం రోడ్ మీదుగా తిరిగి బస్టాడు లో బహిరంగ సభ ఉదయం 12 గంటలకు ప్రారంభం అవును ఈ ఉత్సవాలలో పల్లె సుద్దులు జానపద గేయాలు విప్లవకరా సాహిత్యం ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడును అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు తోపు కృష్ణప్ప ఎం సాంబశివ సుమిత్రమ్మ కే మురళి సుధీర్ చిన్నయ్య జక్కల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయమే విద్యాభివృద్ధి



**కలికిరి మేజర్‌న్యూస్ :** కలికిరి మండలం ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం తల్లిదండ్రుల సమావేశం కరస్పాండెంట్ సుజాత అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాయిరాం స్కూల్ కరస్పాండెంట్ వై జనార్ధన రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమన్వయంతో పిల్లల అభివృద్ధి, క్రమశిక్షణ అలవడుతాయి అన్నారు. ప్రతి సంవత్సరం 100% ఫలితాల కంటే విద్యార్థులు నైతికత కూడా ముఖ్య అవసరమని ఆదినారాయణ రెడ్డి తెలిపారు. విద్యార్థుల అభివృద్ధికై మా సర్వశక్తుల కేంద్రీ కరిస్తామని కరస్పాండెంట్ సుజాత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలంలోని మూలపల్లె గ్రామ పంచాయతీలోని మూల పల్లెలో శనివారం ఉదయం పింఛన్ ప్రతి ఇంటి తలుపు కొట్టి అధికారులతో మమేకమై తెలుగు తమ్ముళ్లు గ్రామపంచాయతీలో అర్హులైన ప్రతి అవ్వ తాతలకు వికలాంగులకు పింఛన్ మా చేత ఇప్పించడం మా కూటమి పార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, బిజెపి నాయకులు మాకుఇచ్చిన అపూర్వ గౌరవం అని కూటమి నేతలపండుగ వాతావరణం అంటూ ఆనంద వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండలకన్వీనర్‌మామిడి సుబ్బారెడ్డి, వీఆర్వో గౌస్, మామిడి వెంకట సుబ్బారెడ్డి, పంచాయతీసిబ్బంది,తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మూడవ తేదీ నుండి ఓపెన్ ఇంటర్ పరీక్షలు ప్రారంభం



**చిట్వేలి మేజర్ న్యూస్:** చిట్వేలి మండలం మూడవ తేదీ నుండి ఓపెన్ ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతాయి కాలేజీల మధ్య సమన్వయం లేకపోవడంతో కొంతమంది తమకు సంబంధించిన అనుకూలమైన అధ్యాపకులను ఇన్విజిలేటర్లను నియమించుకుంటున్నట్లు అనుకుంటున్నారు. నిజాయితీగా చదువుకుంటున్నటువంటి విద్యార్థులకు తమకు అన్యాయం జరుగుతుం దేమోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు ఎలాంటి అవకతవకలు లేకుండా పరీక్షలు సజావుగాజరిగేందుకుఉన్నతాధికారులు చర్యలు తీసుకొని అందరికీ న్యాయం జరిగేలా చూడాలని వారు విన్నవించుకుంటున్నారు

## రాజగోపాల్ రెడ్డి మృతి చెందడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు

### - డా.మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

**రామాపురం మేజర్‌న్యూస్:** మండలం లోని నల్లగుట్ట పల్లి పంచాయతీ కర్ణపు వాండ్ల పల్లికు చెందిన తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు నల్లగుట్టపల్లి మాజీ సింగల్ విండో అధ్యక్షుడు ఎమ్. రాజగోపాల్ రెడ్డి మృతి చెందడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు .శనివారం రాజగోపాల్ రెడ్డి మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని భౌతికాయానికి సంతాపం వ్యక్తం చేశారు . మృతుని కుటుంబానికి అండగా ఉంటామని హామీఇచ్చారు.వీరితోపాటు మార్కెట్ కమిటీ మాజీచైర్మన్‌రమేష్ రెడ్డి ,చంద్రమౌళి, భవనం వెంకటరామిరెడ్డి, ఆగ్రో వెంకట రామిరెడ్డి. చెన్నకృష్ణారెడ్డి. లు సంతాపం తెలిపారు.



# చిట్వేలిలో భేటి బచావో...భేటి పడావో



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండలకేంద్రమైన చిట్వేలిలో శనివారం భేటి బచావో.. భేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సిడిపిఓ నిర్మలాజ్యోతి తెలియజేశారు. మండలంలో ఈకార్యక్రమాలను వారం రోజుల పాటునిర్వహిస్తామన్నారు. ఆడబిడ్డలను రక్షిద్దాం, ఆడబిడ్డలను చదివిద్దాం, ఆడబిడ్డలే జగతికి మూలంనినాధాలతోసైకిల్ ర్యాలీ నిర్వహించారు. శింగన విమల వీధిలో అప్పుడేపుట్టిన ఆడబిడ్డకు డ్రస్సు,స్వీట్స్ తో వేడుక నిర్వహించారు.ఆడబిడ్డ పేరుతోమొక్కలునాటడం,ఆడబిడ్డపై శ్రద్ధ, ప్రేమనువివరిస్తూతల్లికి అవగాహన కల్పించడం, మహిళలకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్లు వసుందరమ్మ,సురేఖా రాణీ, అంగన్వాడీ వర్కర్స్ సుజాత,సుధామని, ఉన్నతపాఠశాల బాలికలు పాల్గొన్నారు.

## ఈనెల 4,5 తేదీల్లో కృత్రిమ కాలు కొలతల పరిశీలన క్యాంప్

– వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు అండ్ వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కృష్ణకిషోర్ ఆధ్వ ర్యంలో చెన్నై ఫ్రీడమ్ ట్రస్ట్ వారి సహకారంతో కృత్రిమ కాలు (ఆర్టిఫిషల్ లింబ్స్) కొలతల కొరకు క్యాంప్–2025 మార్చి 4,5వ తేదీలలో అన్న మయ్య జిల్లా,కలెక్టర్ కార్యాలయం రాయచోటి నందు జరుగునని వెలుగు ప్రత్యేక పాఠశాల సెక్రెటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ క్యాంపు రోజున కాలు కొలతలు తీసుకొని పదిరోజులు తరువాత రూ.51 వేలు విలువ చేసే ఆధునిక వెయిట్ లెస్ కృత్రిమ కాలు ఉచితంగా అమర్చబడున న్నారు. కావలసిన వారు క్రింది వారికి ఈ రోజే ఫోన్ చేసి మీ పేరు (రిజిస్టర్ ) నమోదు చేసుకోవ లెనన్నారు. ఇంతకు ముందు రిజిస్టర్ చేసుకున్న వారు మళ్ళీ రిజిస్టర్ చేసుకోవలసిన అవసరం లేదన్నారు.బీఎం హుస్సేన్,డి.రమేష్ 8074623993, 918 2778324,08562–295480 అనే ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.ఈ క్యాంపుకు హాజరయ్యే దివ్యాంగులు తీసుకెళ్లవలసిన కావల సిన డాక్యుమెంట్లు ఆధార్ కార్డు, సదరం సర్టిఫికె ట్,రేషన్ కార్డు,రెండు ఫోటోలు) 2 సెట్ల జిరాక్స్ లు మాత్రమేన న్నారు. ఈ సదవకాశాన్ని దివ్యాం గులు సద్వినియోగం చేసుకోవాలని,విభిన్న ప్రతిభా వంతులు హిజ్రాలు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కృష్ణకిషోర్వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి తెలియజేశారు .

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంజాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్ నందు ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వ ర్యంలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, మానవజాతి మునగడ సాధించడంలోనూ, మన దేశ శాస్త్ర విజ్ఞాన ప్రగతిని ప్రపంచ నలుమూలల తెలిసేలా చాటి చెప్పిన సర్ సివి రామన్ పరిశోధనా ఫలితం అయినటువంటి రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ చేసిన రోజుని జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే సైన్స్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే వైజ్ఞానిక భావాలనుపెంపొందించుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా చిట్వేల్ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బావి భారత శాస్త్ర వేత్తలు గా ఎదిగే విద్యార్థుల యొక్క శాస్త్రీయ ఆలోచనలు సృజనాత్మక కల్పనలు వెలికి తీసేందుకు పాఠశాల స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అలాగే విద్యార్థులకు సైన్స్ రంగోలి పోటీలు నిర్వహించడం జరిగింది. చివరిగా వైజ్ఞానిక ప్రద ర్శనసైన్స్రంగోలినందు ప్రతిభ కనబరి చిన విద్యార్థినీవిద్యార్థులకుబహుమతి ప్రధా నం చేయడంజరిగింది. ఈ కార్యక్రమం లో పాఠ శాల సైన్స్ ఉపాధ్యా యులు అయిన చం ద్ర య్య,యుగంధర్,శివనారాయణ ,దుర్గ రాజు, వెంకటసుబ్బయ్య ,బాదుషా, కళావతి ,సుహా సిని,గాయత్రి,లక్ష్మీ ప్రసన్న ,చంద్ర సుబుద్ది మొదలగువారు పాల్గొనడం జరిగింది.

# సంక్షేమము అభివృద్ధికి చిరునామాగా బడ్జెట్



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం సూపర్ సిక్స్ సహా మేనిఫెస్టోలో హామీల అమలుకు 2025–26 బడ్జెట్లో పెద్ద పీట వేసి హామీలు నెరవేర్చు కున్నాం. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు 20 వేలు ఇచ్చేలా కేటాయింపులు చేసి రైతులుగా అండగా నిలిచాం. తల్లికి వం దనం పథకం కింద కుటుంబంలో చదువు కునే ప్రతి విద్యార్థికి 15 వేలు కేటాయిం చడం స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం పథకం అమలు చేసేలా ప్రణాళికలు చేపట్టడం గొప్ప విషయం. ఎటువంటి జాప్యం లేకుండా కార్పొరేట్ వైద్యం అందేలా హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేయడం రోగులకు ఊరట కలిగించే అంశం. ఈ ఏడాదిలోనే 25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా పథకం వర్తింపజేయడం పేదలకు మేలు కలుగుతుంది. ఎన్టీఆర్ వైద్య సేవను కొనసాగిస్తూనే ఆరోగ్య బీమా పథకం అమలు చేయడం రాష్ట్ర ప్రజలకు వరం. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం వల్ల ఆర్థిక ఇబ్బందులు తగ్గుతాయి. చేనేత కార్మికులకు 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపారు. మరమగ్గాలపై ఆధారపడే వారికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, నాయీ బ్రహ్మణుల సెలూన్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించి వారికి ఆర్థిక ఇబ్బందుల నుంచి ఉపశమనం కల్పించారు. వృద్ధుల సంరక్షణకు 12 వృద్ధాశ్రమాలు ఏర్పాటు అనేది వృద్ధులకు ఎంతో మేలు . ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 7 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్లో ప్రతిపాదనలు చేశారు. టిడ్కో ద్వారా 2 లక్షల ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్లో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇళ్ల నిర్మాణం నిమిత్తం ఎస్సీలకు అదనంగా 50 వేలు, ఎస్టీలకు అదనంగా 75 వేలు ఇవ్వనున్నట్టు బడ్జెట్లో ప్రకటించడం ద్వారా రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఇల్లు కల్పించే నాన్న కోటమివ రోజు లక్ష్యం నెరవేరినట్టే. చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు అందించే సాయాన్ని 10 వేల నుంచి 20 వేలకు పెంచి మత్స్యకారుల్లో ఆనందం నింపారు. దీపం 2.0 కింద నిధుల కేటాయించారు. ఆదరణ పథకం పునఃప్రారంభించిన కూటమి ప్రభుత్వం, నిధులు కేటాయించినందుకు గుత్తి నరసింహ కృతజ్ఞతలు తెలిపారు.

# వితంతు పెన్షన్ల పంపిణీ



**పెనగలూరు, మేజర్ న్యూస్ :** పెనగలూరు మండలానికి సంబంధించి వితంతు పెన్షన్లు విడుదలైనట్లు మండల ప్రధానకార్యదర్శికొత్తపల్లికళాచంద్ర పేర్కొన్నారు. అందులో భాగంగా ముద్రపల్లికి1, ఈటిమార్పురంకి 3, కట్టావారి పల్లెకి 2 ,నారాయణ నెల్లూరుకి 4, కొండూరు–1కి 4,కొండూరు–2కి1,ఓబిలికి 3,పెనగలూరుకి 3,శింగారెడ్డి పల్లికి 1 పొందలూరు కి 1 మొత్తం మీద పెనగలూరు మండలానికి 23 వితంతు పెన్షన్లు మంజూరు అయినట్లుగా తెలియజేశారు. మార్చ్ 1 న పెన్షన్ల పంపిణీ లో భాగంగా నారాయణ నెల్లూరు పంచాయతికి నూతనంగా ఏర్పాటు అయిన వితంతు పెన్షన్ల పంపిణీ లో ఎంపీడీవో విజయరావు ,మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కళాచంద్ర ,తోట పిచ్చయ్య, తోట వాసు ,కేతా మల్లికార్జున గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నట్లుగా తెలియజేశారు.

## గాలికుంటు నివారణ టీకాల పంపిణీ



**కలికిరి మేజర్ న్యూస్ :** పశుసంవర్ధక శాఖ తరపున గాలికుంటు నివారణ టీకాలు పశువులకు పంపిణీ చేస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ సంచాలకులు వెంకటరమణ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భాగంగా నాలుగు నెలల వయసు పైబడిన ప్రతి పశువుకి టీకాలు తప్పనిసరిగా వేయిం చాలని డాక్టర్ కె వెంకటముని నాయుడు సహాయ సంచాలకులు ప్రాంతీయ పశువైద్య శాల కలికిరి వారు తెలిపారు.ఈ కార్యక్ర మాన్ని అంకంవారి పల్లి సర్పంచ్ ఎల్లయ్య చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభిం చారు. ఇందులో భాగంగానే ఈనెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు బ్రష్ సెల్లో వ్యాధి నివారణ కొరకు టీకాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని నాలుగు నుండి తొమ్మిది నెలలు మధ్య వయసున్న ప్రతి పెయ్యి దూడకు ఈ టీకాలు ఖచ్చితంగా వేపించాలి. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ గిరినాథ్ రెడ్డి పశు సంవర్ధక సహాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రారంభమైన బేటి బచావో - బేటి పడావో కార్యక్రమం



**కలికిరి మేజర్ న్యూస్ :** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వాల్మీకిపురం వారి పరిధిలో కలికిరి మండలంలో బేటి బచావో– బేటి పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, ఈ బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం స్థాపించి ఇప్పటికీ 10 సంవత్సరాలు పూర్తయిందని మార్చి 1వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు ప్రతిరోజు ఒక్కొక్క ప్రోగ్రాం నిర్వహించబడుతుందని అందులో భాగంగా ఒకటవ తేదీ ఆడ పిల్లలచే సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కలికిరి మండలంలోని బాలికోన్నత పాఠ శాలలో నిర్వహించారు. బాలికను బతికిద్దాం –బాలికను చదివిద్దాం. ఆడపిల్ల చదువు– దేశానికి వెలుగు. ఆడపిల్లలపై లైంగిక వేధింపులు నశించాలి. నేటి బాలికల ఆరోగ్యం రేపటి పిల్లల ఆరోగ్యం, బాల్య వివాహాలు అరికట్టాలి, మేము బాలికలము – వధువులము కాము అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మాజీ, ప్రసన్న, అంగన్వాడీ సెక్టార్ కార్యకర్తలు, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, బాలికలు పాల్గొన్నారు.

## సైన్స్ టాలెంట్ లో సత్తా చాటిన బోయినపల్లి హై స్కూల్ విద్యార్థులు

**రాజంపేట, మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం కొత్త బోయినపల్లి అన్నమాచార్య ఫార్మసీ కాలేజీ ఆధ్వర్యంలో మండల స్థాయిలో జరిగిన సైన్స్ టాలెంట్ లో కొత్త బోయినపల్లి ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ మేరకు శనివారం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ఇన్చార్జి హెడ్మాస్టర్ సంగరాజు శారద ఆధ్వర్యంలో అభినందన సభ జరిగింది. సైన్స్ ఉపాధ్యాయులు శేషగిరి ఆధ్వర్యంలో సైన్స్ టాలెంట్లో బృంద కావ్య, భార్గవి ప్రియ ద్వితీయ బహుమతి పాటు 1500 నగదు సాధించారు.వారితో పాల్గొన్న వారికిసర్టిఫికెట్లనుఅందజేసిఅభినందిం చారు.ఇంకాకార్యక్రమంలోఉపాధ్యాయుని ఉపాధ్యాయులువిద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవ, కళ్యాణోత్సవ ఏర్పాట్లు అత్యంత పకడ్బందీగా జరగాలి

- ఏప్రిల్ 6 నుండి 15వ తేదీ వరకు కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం - లక్షకు పై చిలుకు కల్యాణోత్సవానికి భక్తులు హాజరు
- బ్రహ్మోత్సవానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి - కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి. శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, టీటీడీ ఈవో శ్యామలరావు



**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** ఏప్రిల్ 6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలను టీటీడీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఒంటిమిట్టలోని టీటీడీ పరిపాలన భవనంలో శనివారం కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి .శ్రీధర్, ఎస్పీ అశోక్ కుమార్, టీటీడీ ఈవో శ్యామలరావు, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం ఉన్నత స్థాయి అధికార సమావేశం నిర్వహించారు. ముందుగా వారు టీటీడీ ఆధ్వర్యంలో గుత్తేదారులు రామాలయంలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను పరిశీలించి బ్రహ్మోత్సవాల నాటికి పనులన్నీ పూర్తిచేయాలని గుత్తేదారులను ఆదేశించారు. అనంతరం టీటీడీ పరిపాలన భవనంలో ఏర్పాటుచేసిన క్షేత్రస్థాయి అధికార సమావేశంలో కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ ఏప్రిల్ 6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలను జిల్లా అధికారులు టిటిడి అధికారులతో సమన్వయం చేసుకొనిఎంతోపకడ్బందీగామెనూ ప్రకారం వైభవోపేతంగా నిర్వహించి విజయ వంతం చేయాలని కోరారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన టీటీడీ ఆధ్వర్యంలో అత్యంత ఆడంబరంగా నిర్వహించబోయే సీతారామ కళ్యాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు వచ్చే అవకాశం ఉందని అందుకు తగ్గట్లుగా అన్ని రకాల ఏర్పాట్లను ఇప్పటి నుంచే కార్యాచరణ చేసుకోవాలన్నారు. కల్యాణోత్సవానికి లక్ష



పైచిలుకు భక్తులు, మంత్రులు ప్రముఖులు రావచ్చని అంశంపైన దృష్టి సారించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ మేరకు జిల్లాస్థాయి ఉన్నతాధికారులు, టీటీడీ ఉన్నతాధికారులు ఒక ఏకాభిప్రాయానికి వచ్చి ఏర్పాట్లకు సన్నద్ధం కావాలన్నారు. విధులు నిర్వహించాలన్నారు. కళ్యాణ వేదిక వద్ద ముందు గ్యాలరీలలో ఒక్కొక్క గ్యాలరీకి ఒక పర్యవేక్షకుడిని నియమించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా చూస్తామన్నారు. క్యూలైన్ల వద్ద గాని ఎక్కడ గాని భక్తులు తొక్కిసలాట లేకుండా పోలీసులు పరిరక్షించాలన్నారు. కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చే మంత్రులకు ప్రముఖులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్తు సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా నిర్విరామంగా విద్యుత్ సరఫరా అయ్యేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని షార్ట్ సర్క్యూజ్ కాకుండా సక్రమంగా ఉన్నాయి అనే సర్టిఫికెట్ను విద్యుత్ అధికారులు ఇవ్వాలన్నారు. అందుకు తగిన విధంగా విద్యుత్ అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. విజయవాడ ,హైదరాబాద్ ,తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందువల్ల అన్నమయ్య జిల్లా నుంచి ఆర్టీసీ బస్సులను రోడ్లపైకి తేవాలన్నారు. కడప, రాయచోటి, రాజంపేట నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్ ప్రదేశాలు, ఇతర జిల్లాల నుంచి ఎన్ని ఆర్టిసి బస్సులు ఒంటిమిట్టకు వస్తున్నాయో తెలుసుకొని పార్కింగ్ ప్రదేశాలను ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇతర పుణ్యక్షేత్రాల దర్శనం బస్సుల ఏర్పాటు దర్శన సౌకర్యం కల్పించేలా దేవాదాయ కమిషనర్ను ఆదేశించారు. ఒకవేళ పార్కింగ్ ప్రదేశాలకు కళ్యాణ వేదిక దూరంగా ఉంటే అక్కడి నుంచి ఉచిత బస్సులు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యం కల్పించాలన్నారు. భక్తులకు అసౌకర్యం లేకుండా ఆర్టీసీ విచారణ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఐదు నిమిషాలకు ఒకసారి మైకులో బస్సులు ప్రయాణించు వేళలు తెలియజేయాలన్నారు. వచ్చిన భక్తులు తమ తమ గమ్యస్థానాలు చేరేంతవరకు రక్షిస్తామన్నారు. వాహనాల పార్కింగ్ వద్ద టోయింగ్ వాహనాలను సిద్ధం చేసుకోవాల న్నారు. ఉత్సవాలకు కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు ఎటువంటి లోటుబాట్లు లేకుండా మౌలిక సౌకర్య విషయాల్లో ఎటువంటి రాజీ లేకుండా అధికారు లందరూ బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. శానిటేషన్, మరుగుదొడ్లు ,విచారణ కేంద్రాలు, అన్నప్రసాదాలు వితరణ, విచారణ కేంద్రాలు, రవాణా, విద్యుత్ సరఫరా, ఉచిత ఆరోగ్య కేంద్రాలు, 108 వాహన సేవలు, తనిఖీ కేంద్రాలు, అత్యవసర మందులు, ఎల్ఈడి లైటింగ్ సిస్టం, నిర్విరామంగా విద్యుత్ సరఫరా, సీసీ కెమెరాలు, ఇవన్నీ కూడా ఉన్నత స్థాయి అధికారులు అందరూ పక్కాగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. రాత్రి వేళలో సీతారామ కళ్యాణోత్సవం కావడం చేత విస్తృత తనిఖీలు, విద్యుత్తు లైటింగ్ సిస్టం అత్యంత ప్రధానమన్నారు. అనంతరం టీటీడీ ఈవో శ్యామల రావు మాట్లాడుతూ టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించబోయే శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవం పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. మార్చి చివరి నాటికి ఆలయంలో అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలన్నారు. కళ్యాణ వేదికను రకరకాల విద్యుత్ దీపాలంకరణలతో, స్వాగత ఆర్చీలతో భారీగా అలంకరించాలని సీతారామ కళ్యాణం గురించి నలు దిశల చెప్పుకునే విధంగా భక్తులను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్ది శాస్త్రోక్తంగా వేదమంత్రాల నడుమ కళ్యాణాన్ని నిర్వహిస్తామన్నారు. అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు ఇప్పటినుంచి నిర్వహిస్తున్నామన్నారు. కడప జిల్లాఅధికారులతో,టిటిడి అధికారులందరూ సమన్వయం చేసుకొని ఒకరి నొకరు ఐకమత్యంగా బాధ్యతలు చేపట్టి కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అందుకు తగినట్లుగా టీటీడీ అధికారులు ప్లాన్ చేసుకోవాలన్నారు. బ్రహ్మోత్స వాల ఏర్పాట్లపై ప్రచార రథాలను, గోడపత్రాలను రంగంలోకి దించి నలు దిశల వ్యాపింప చేస్తామన్నారు. ఒంటిమిట్ట పరిసర ప్రాంతాల్లో బ్రహ్మోత్సవాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. నిర్వర్తించాల్సిన పనులన్నీ చెక్ లిస్ట్ ద్వారా సిద్ధం చేసుకోవాలని ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలుఏర్పాటుచేయాలన్నారు. ఆ దిశగా ఇంజనీరింగ్ అధికారులు ముందుకు నడవాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన సీతారామ కళ్యాణం రోజు భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. కళ్యాణోత్సవానికి లక్ష మంది భక్తులు రావచ్చని అంచనాతో జిల్లాస్థాయి అధికారులతో టీటీడీ అధికారులు ఒక ప్లాన్ ప్రకారం చేయాల్సిన పనులన్నీ సిద్ధం చేసుకోవాలన్నారు. శాఖల వారీగా అధికారులతో సమీక్షించారు. ఆలయం వద్ద



కళ్యాణ వేదిక వద్ద భక్తుల రద్దీ ఎప్పటికప్పుడు కనుక్కోవాలని అందుకు తగ్గట్లుగా అధికారులు దిశా నిర్దేశితాన్ని మార్చుకోవాలన్నారు. వచ్చిన భక్తులకు ఉక్కపోతకు తట్టుకునేందుకు గ్యాలరీల వద్ద పెద్ద పెద్ద ఫ్యాన్లు అమరిక, గ్యాలరీల ఏర్పాటు, ఎప్పటికప్పుడు మజ్జిగ,మంచినీరు,అన్నప్రసాదాలు,ముత్యాలు, తలంబ్రాలు పంపిణీ క్యూ లైన్ లలో భక్తులు తొక్కిసలాటకు తావు లేకుండా భద్రతా బలగాలను ముమ్మరం చేయాలన్నారు. వేసవికాలం కావడం చేత రక్షణ కవచాలను సిద్ధం చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ కుమార్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో, కళ్యాణోత్సవంలో బార్కెట్లను సిద్ధం చేసుకోవాలన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద రక్షకబటులను నియమిస్తామన్నారు. గట్టి భద్రత కల్పిస్తామన్నారు. గత బ్రహ్మోత్సవాలలోని అనుభవాలను గుర్తు పెట్టుకొని ఎక్కడ కూడా పొరపాటు లేకుండా రాజీ పడకుండా అన్ని భద్రత బలగాలను ముమ్మరం చేస్తామన్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ సంవత్సరం శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలను ప్రణాళిక ప్రకారం పక్కాగా జరిగే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్ఓ విఘ్నేశ్వర నాయుడు, డిఆర్డిఏ మెప్మా పీడీలు ఆనంద్ నాయక్ ,కిరణ్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి ధర్మారావు, టూరిజం అధికారి సురేష్, డి ఎం హెచ్ ఓ నాగరాజు, డిపిఓ రాజ్యలక్ష్మి, ఆర్టీసీ ఆర్ఎం ప్రసాద్ రెడ్డి, తదితర జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారంలో అధికారుల పనితీరు భేష్

- మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ప్రశంస

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం, బి.కొత్తకోట మండలానికి సంబంధించి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 1023 అర్జీల)లో 60 శాతం పరిష్కరించినట్లు సబ్ కలెక్టర్ తెలిపారు.శనివారం ఆయన మండలంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలు పరిష్కరించడంలో తహసిల్దార్ మహమ్మద్ అజారుద్దీన్ మెరుగ్గా పూర్తి చేశారని ఇంకా 40 శాతంలో బి.కొత్తకోట రెవెన్యూ పరిధిలో 210,బడికాయల పల్లి 75,గట్టు సంబంధించి 62,మొత్తంగా 40 శాతం పరిష్కరించాల్సి ఉందని తెలిపారు.అదేవిధంగా జీవో నెంబర్ 31 ప్రకారం ఎవరైతే ఇల్లు లేకుండా గుడిసెలు వేసుకొని ఉంటారు వారికి అర్హత కలిగిన ఉంటే ఒకటిన్నర సెంటు కేటాయించాలని ప్రభుత్వం జీవో నెంబర్ 31విడుదల చేసిందని,ఈ కాల పరిమితి ఈ సంవత్సరం ఆఖరి వరకు వర్తిస్తుందని,ఎటువంటి ఆసరా లేనివారికి ఇదొక గొప్ప వరమని సబ్ కలెక్టర్ తెలిపారు.అలాగే మదనపల్లి డివిజన్ పరిధిలో 18 వేల వరకు ఇంటి స్థలాలకు అర్జీలు వచ్చాయని,అందులో నాట్ ఎలిజిబుల్ వారిని గుర్తించే పనిలో వీఆర్వోలు నిమగ్నమై ఉన్నారని,ఎలిజబుల్ అయిన వాళ్ళకి కచ్చితంగా ఇంటి పెట్టాలు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మొహమ్మద్ అజారుద్దీన్, ఆర్.ఐ.వీరాంజనేయులు,సర్వేయర్,విఆర్వోలు పాల్గొన్నారు.




## ఎన్టీఆర్ భరోసా పథకంతో అవ్వ,తాత,వితంతువుల జీవితాల్లో ఆనందం

- టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు



**ములకలచెరువు,మేజర్న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పథకంతో అవ్వ,తాత,వితంతువులకు కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు పేర్కొన్నారు.శనివారం ములకలచెరువు మండల కేంద్రంలోని రాజుకాలనీ నందు ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలు అమలులో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షనుపై తొలి సంతకం చేశారన్నారు.అధికారులు టిడిపి నాయకుల సమన్వయంతో కేవలం ఒక్కరోజులోనే పెన్షన్ పూర్తి చేయడం శుభపరిణామమన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కేవీ రమణ, రాజంపేట పార్లమెంట్ మహిళా కార్యదర్శి గంగాదేవి, నియో జకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు భజంత్రి రామంజులు,మాజీ గ్రామకమిటి అధ్యక్షులు పాల రాము,మౌలా, రామలక్ష్మి, కమలమ్మ, విజయమ్మ, గోవిందు,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన ఓబులవారిపల్లె బిజెపి మండలధ్యక్షుడు ముక్క రూపేష్ రెడ్డి

**ఓబులవారిపల్లి మేజర్ న్యూస్ :** హైదరాబాద్,జూబ్లీహిల్స్ లో మాజీ సిఎం బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్కుమార్రెడ్డిని,ఓబుళవారిపల్లి మండల బిజెపిఅధ్యక్షులుముక్కరూపేష్ రెడ్డి మర్యాద పూర్వకం గా కలసి బిజెపి పార్టీని బలోపేతం చేయడం కోసం వారి సూచనలు, సలహాలు తీసుకోవడం జరిగింది.



# ఎంబిబిఎస్, ఎమ్ఎస్, ఎండి చదివిన డాక్టర్లతో
# పోటీపడుతున్న ఆర్ఎంపీ శంకర్ దాదాలు




**కేవి పల్లి మేజర్ న్యూస్:** పీలేరు నియోజకవర్గం లోని ఆరు మండలాలలో ఎంబిబిఎస్, ఎమ్ ఎస్, ఎండి చదివిన చదివిన డాక్టర్లు ప్రభుత్వం వైద్యశాలలో ఉద్యోగాలు దొరకక బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకొని తమకు ఉన్న ఆస్తులను అమ్ముకొని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అత్యాధునిక పరికరాలతో తగిన సిబ్బందితో తమ తమ వైద్యశాలలకు వచ్చే రోగులకు చికిత్స సొంత భవనాలు ఉన్నవారు కరెంట్ బిల్లులు సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితులలో ఉన్నారు. అద్దె భవనాలలో ఉన్న వారి పరిస్థితి మరి దారుణంగా ఉంది. గత 30 సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు కొంతవరకు నిలదొక్కుకున్నారు. ఈ నియోజకవర్గంలో పీలేరు వాల్మీకిపురం గుర్రంకొండ కలికిరి కలకడ కె.విపల్లి మండలాలు ఉన్నాయి. పీలేరు లో సుమారు 20 మంది ఎమ్ ఎస్ ,ఎండి చదివిన డాక్టర్లు ఉండగా వీరికి పోటీగా సుమారు 30 మంది




ఆర్.ఎం.పి ప్రాథమిక చికిత్స, ఆరోగ్య కేంద్రాలు నడుపు తున్నారు. వారే సొంతంగా మెడికల్ షాపు లను పెట్టుకున్నారు. వీరి చదువు అర్హత పదో తరగతి లోపే ఉన్నది. వైద్య విద్యలో ఎలాంటి పరిజ్ఞానం లేనప్పటికీని శేతస్కోపు మెడలో వేసుకుని తెల్లటి కోటి ధరించి బీపీ పరీక్షించుటకు సిగ్మో మానోమీటర్‌ను ఉపయోగించుతూ పక్కనే పెట్టుకుని పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇక్కడికి వచ్చే అమాయక పేషెంట్లకు నీకు బీపీ ఉంది, నీకు షుగర్ ఉంది, త్వరలో నీకు మోకాలు నొప్పులు వస్తాయి, తలనొప్పిగా ఉంటుంది, అప్పుడప్పుడు కళ్ళు తిరుగుతాయి, నీరసంవస్తుంది అని జాతకం చెప్పి మేముఇచ్చే మాత్రలు మందులు, ఇంజక్షన్లు పది రోజుల వరకు వేసుకుంటే నీజబ్బులు నయం అవుతాయని మాయమాటలు చెప్పి వేలకువేలు వసూలు చేస్తున్నారు. దీనికితోడు రోగితీ వ్రతను బట్టి ఇక్కడే రెండు రోజులు ఉండాలి అని చెప్పి బెడ్‌చార్జీలు కూడా వసూలు చేస్తున్నారు. పీలేరులోని కడపరోడ్డులో ఉన్న ప్రథమ చికిత్స కేంద్రాలు మహిళ, భార్యాభర్తలు ఇద్దరూ వేరువేరుగా గత 20 సంవత్స రాలుగా క్లినిక్లు పెట్టుకొని అమాయకపు రోగుల నుండి నిలువు దోపిడీ చేస్తున్నారు. ఈ ప్రథమ చికిత్సలను నిర్వహిస్తూ తమబిడ్డలను ఉన్నత చదువులు చదివిపిం చుకుంటున్నారు. కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టిన డాక్టర్లకు వీరు పోటీగా ఉన్నారు. కె.వి పల్లి మండలంలో గర్నిమిట్ట నూతన కాలవలో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. 18 రెవిన్యూ గ్రామాలు సుమారు 200 మజారా గ్రామాలు ఉన్నాయి. సుమారు 10 మంది వివిధ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ను నిర్వహిస్తూ అమాయకపు రోగుల నుండి మాత్రలు ఇంజక్షన్లు ఇస్తూ వేలకు వేలు వసూలు చేస్తున్నారు. ఇదేవిధంగా కలకడ గుర్రంకొండ, కలికిరి , వాయల్పాడు మండలాలలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రథమ చికిత్స కేంద్రాలు పెట్టుకుని వారి నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. అర్హత ఉన్న డాక్టర్లు రోజుకు 10000 సంపాదిస్తూ ఉంటే వీరికి పోటీగా అర్హత లేని ప్రథమ చికిత్స కేంద్ర నిర్వాహకులు కూడా అంతే మొత్తంలో డబ్బు సంపాదిస్తున్నారు. జిల్లా వైద్య శాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి తనిఖీలు చేయకుండా మండల కేంద్రాలలో ఉండి తనిఖీలు తూతూ మంత్రంగా నిర్వహించి వారు ఇచ్చే పారితోషకాన్ని తీసుకొని వెళుతుంటారు. ఇకనైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించాల్సి ఉంది.

# పోసాని డ్రామాలు ఆడారు
## -రైల్వే కోడూరు రూరల్ సీఐ వెంకటేశ్వర్లు



**రాజంపేట ,మేజర్ న్యూస్:** రాజంపేట సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసాని కృష్ణమురళి నిన్న రాత్రి నుండి చాతి నొప్పితో బాధపడుతూ ఉండడంతో, ఆయనను హుటాహుటిన సబ్ జైలు అధికారులు రాజంపేట ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో ఈసీజీ తీసి రక్తపరీక్షలు నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలించాగా. సినీ నటుడు పోసాని కృష్ణ మురళి ఆరోగ్యం పరిస్థితి పై రైల్వే కోడూరు సీఐ వెంకటేశ్వర్లు ఆసక్తికర కామెంట్స్ చేశారు ఛాతీ నొప్పి అని పోసాని డ్రామా ఆడారు. ఆయన అడిగిన పరీక్షలు చేపించాము. పోసానికి ఎటువంటి ఆరోగ్య సమస్య లేదని కడప రిమ్స్ వైద్యులు తెలిపారు. దీంతో ఆయనను తిరిగి రాజంపేట సబ్ జైలుకు తరలిస్తున్నాం అని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# శుభాల వసంతం రంజాన్
## -రంజాన్ మాసపు ప్రారంభపు శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రంజాన్ మాసం శుభాల వసంతమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.రంజాన్ ఒక మహత్తర మాసమని,ఈ పేరు వినగానే మనస్సు భక్తితో, ఆనందంతో పులకరిస్తుందన్నారు. ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిందని, రోజా (ఉపవాస వ్రతం)ఆరాధనను దైవం ఈమాసంలోనే నిర్ణయించినందున ఈ మాసానికి పవిత్రత, గొప్పదనం వచ్చాయన్నారు. నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో కఠోర ఉపవాసాలు చేయడం మహా పుణ్య కార్యమన్నారు.ఈ మాసం వాతావరణమంతా పుణ్యకారం, దైవభీతి అనే సుగుణాలతో నిండాలని,ఈ పవిత్ర రంజాన్ మాసం మానవాళికి శాంతి సందేశం అందించాలని ,అందరి ఇంట సుఖ శాంతులు నిండాలని, రంజాన్ శోభతో రాయచోటి ప్రాంతం విరజిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఉపవాస దీక్షలకు, ప్రత్యేక ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా విద్యుత్, మున్సిపాలిటీ శాఖలు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు. ఈ సంధర్భంగా శ్రీకాంత్ రెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ మాసపు ప్రారంభపు శుభాకాంక్షలు తెలిపారు.




# సిద్ధవటంలో మండల సర్వసభ్య సమావేశం

**సిద్ధవటం మేజర్ న్యూస్:** మండలంలోని పలు సమస్యలను పరిష్కరించాలని మండల సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు విన్నవించారు. సిద్ధవటం మండల ప్రజా పరిషత్ సభా భవనంలో శనివారం మండల అధ్యక్షురాలు జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సిద్ధవటం గ్రామ శివారులో ఉన్న రైతు సేవా కేంద్రానికి విద్యుత్ సదుపాయం లేదని రైతులు ఎవరు కూడా రావడంలేదని సమస్య పరిష్కరించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సభ దృష్టికి తెచ్చారు. మండలంలో ఉన్న 18 గ్రామ పంచాయతీలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి ఆర్డబ్ల్యూ ఏఈ ని ఆదేశించారు. గ్రామ పంచాయతీలకు 36 మినీ గోకులాలు పంచాయతీకి రెండు చొప్పున మంజూరు అయ్యాయని ఓసి ఒకటి ఎస్సీ ఒకటి చొప్పున మంజూరయ్యాయన్నారు. ఆసక్తి గలవారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. పెద్దపల్లి ఎంపీటీసీ రమాదేవి మాట్లాడుతూ భాకరాపేట అంగన్వాడీ కేంద్రం నిరుపయోగంగా ఉందని చర్యలు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సమావేశానికి నలుగురు ఎంపీటీసీలు జంగాలపల్లి, పెద్దపల్లి, పొన్నోలు, టక్కోలు ఎంపీటీసీ లు హాజరు కాగా, ఉప్పరపల్లి, మాచుపల్లి, బొగ్గిడివారి పల్లి, మాధవరం, 1,2 వార్డులు, వంతాటి పల్లె, సిద్ధవటం గ్రామాలకు చెందిన ఎంపీటీసీ లు మండల కో ఆప్షన్ సభ్యులు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు గ్రామ సర్పంచులు పాల్గొన్నారు. ఎలాంటిఅవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇన్చార్జి ఎస్ఐ బి శివప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలి
## -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలో మార్చి 08న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని తన ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వివిధ శాఖల అధికారులతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోజున జరగబోయే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని పిడి ఐసిడిఎస్, పిడి డిఆర్డిఏ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో మహిళలకు ప్రభుత్వం నుంచి డి ఆర్ డి ఏ, మెప్మా, ఎస్సీ కార్పొరేషన్, పరిశ్రమల శాఖ, నైపుణ్య అభివృద్ధి, తదితర శాఖల నుండి ఎన్నో రకాల సంక్షేమ మరియు చేయూతనిచ్చే పథకాలు అమలు అవుతున్నాయని, ఈ శాఖలన్నింటినీ సమన్వయం చేసుకొని మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాలు జిల్లాలో మరింతమంది మహిళలకు చేరువయ్యేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం ఐ సి డి ఎస్ పిడి రమాదేవి మాట్లాడుతూ మార్చి 01 నుండి 08 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, కార్యక్రమాల వివరాలు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పై ర్యాలీ, ఆడపిల్లలు పుట్టిన సందర్భంగా మొక్కలు నాటడం, బాల్య వివాహాల నిర్మూలనపై ర్యాలీ, మహిళలకు ఉపాధి అవకాశాలపై అవగాహన, ఉన్నత స్థాయికి ఎదిగిన మహిళలకు సన్మానం, పిసిపిఎన్డిటి చట్టంపై అవగాహన, మహిళల హెల్ప్ లైన్ 181, బాలలకు హెల్ప్ లైన్ 1098 పై అవగాహన, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టుగా కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో పిడి ఐసిడిఎస్ రమాదేవి, పిడి డిఆర్డిఏ సత్యనారాయణ, బీసీ సంక్షేమ శాఖ అధికారి సురేష్, తదితర అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వాసుపత్రి పరిరక్షణ కోసం చర్యలు శూన్యం

– ఆసుపత్రి పరిరక్షణ కోసం త్వరలో ఉద్యమ కార్యాచరణ – సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ధర్మాసుపత్రిని ప్రైవేట్ పరం కాకుండా శాసనసభ్యులు షాజహాన్ బాషా ఇచ్చిన హామీ ఏమైందని,ఆసుపత్రి పరిరక్షణ కోసం తీసుకున్న చర్యలు శూన్యమని సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు అన్నారు.శనివారం స్థానిక ప్రభుత్వాస్పత్రి వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడుతూ మెడికల్ కాలేజీని ప్రైవేట్ భాగస్వామ్యం తో నిర్వహించాలనే కూటమి ప్రభుత్వ చర్యలు అర్థరహితమన్నారు.పేద వాడికి వైద్యసేవలు దూరం చేయాలని,వైద్యాన్ని కూడా వ్యాపారంగా మార్చుడం కోసమే 4పి మోడల్ ప్రతిపాదిస్తున్నారన్నారు.మదనపల్లి ధర్మాసుపత్రి ప్రయివేట్ పరం కాకుండా కాపాడటం కోసం సిపిఎం సామూహిక దీక్షలు చేసిందని అన్ని ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చాయని గుర్తుచేశారు.ప్రభుత్వ ఆసుపత్రి ప్రయివేటు పరం కావడం పట్ల ప్రజల్లో వచ్చిన ఆందోళన నేపథ్యంలో మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా సిపిఎం దీక్ష శిబిరానికి వచ్చి నెల రోజుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు అన్నింటిని భర్తీ చేస్తామని,స్టాఫ్ నర్సులు బదిలీ కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.72 మంది డాక్టర్లు ఉండాల్సిన ఆస్పత్రిలో కేవలం 17 మంది మాత్రమే ఉన్నారని,అధిక సంఖ్యలో నర్సింగ్ స్టాఫ్ ను బదిలీ చేసారన్నారు.రోజురోజుకి అవుట్ పేషెంట్స్ తగ్గిపోతున్నారని,ప్రతి చిన్న కేసును రెఫెర్ చేయడమే ఇందుకు కారణమన్నారు.ఇఎన్ టి వైద్యులే లేరని,ఆర్థో ఆపరేషన్లు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాళీ పోస్టులు భర్తీ చెయ్యాలని,ప్రభుత్వ ఆసుపత్రి ప్రయివేటు పరం కాకుండా చర్యలు తీసు కోవాలని లేని పక్షంలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరిశర్మ, నాగరాజు ,నరసింహ,జయబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరిన కుప్పాల జ్యోతి, కిరణ్





**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** మనప్రియతమ నాయకులు నరేంద్ర మోడీ యొక్క పరిపాలన విధానాలు, దేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలపాలన్న అకుంఠిత దీక్ష , ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి విషయంలో అనుసరిస్తున్న వైఖరి పట్ల ఇతర పార్టీల నాయకులు సైతం మెచ్చుకుని ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో ప్రజలకు సేవచేసుకునేందుకు ఉత్సాహంగా ఉన్నారు.అటువంటి కోవకు చెందినవారిలో... అపారమైన రాజకీయ అనుభవం, సమాజం పట్ల బాధ్యత , దేశభక్తి, ధర్మ నిష్ఠ ఉన్నటువంటి, గతంలో జనసేన, వైసీపీ పార్టీలలో వివిధ భాధ్యతలు చేపట్టిన కుప్పాల జ్యోతి, మరియు భర్త కిరణ్ మన భారతీయ జనతా పార్టీ కుటుంబంలోకి రావడం హర్షించదగ్గ విషయం. వారిని మన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించినటువంటి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరికి ,మరియు జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ కి, కన్వీనర్ గడ్డం చెంగల్ రాజు కి, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడుకి , ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. కుప్పాల జ్యోతి, కిరణ్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా , ఎక్కువ సమయాన్ని కేటాయిస్తారని ఆశిస్తూ... వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు.సాయం శ్రీధర్ రైల్వే కోడూరు మండల అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ..

# పింఛన్లు కార్యక్రమంలో కుడా చైర్మన్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్న్యూస్ :** రైల్వేకోడూరు మండలం కె.బుడుగుంట పల్లి గ్రామంలో శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో కుడా చైర్మన్, రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి కె.బుడుగుంట పల్లి గ్రామానికి పోయినా తర్వాత ఆయనకు స్థానికులు కూటమి ప్రభుత్వం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అవ్వ తాతలకు వికలాంగులకు అండగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు.ఎన్ని ఇబ్బందులు ఉన్నా అధిగమించి సామాజిక పెన్షన్ ఒకటవ తారీఖున అందిస్తుందని చెప్పారు. ప్రతి నెల ఫస్ట్ నే ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ చేస్తున్న కూటమి ప్రభుత్వం పింఛను లబ్దిదారులకు కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు,అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేసిన ముక్కా రూపానందరెడ్డి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ను అవ్వ, తాత, వికలాంగులకు రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి చేతుల మీదుగా రైల్వే కోడూరు మండలం కె. బుడుగుంట పల్లి గ్రామంలో అధికారులు,కూటమి పార్టీ మండల నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు ను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ క్రమం పూర్తి స్థాయిలో చేయడం జరుగిందని ఆయన తెలిపారు. ప్రజల కష్టాలు, సమస్యలు తెలిసినవారు కాబట్టే మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగుతుందని ముక్కారూపానంద రెడ్డి అన్నారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ,అధికారులు,కూటమిప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్వేనెంబర్ 239 భూమిలోకి అక్రమంగా వస్తే కేసులు నమోదు చేయండి

– తహసిల్దారుకు సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ ఆదేశం



**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** పట్టణంలోని 239 సర్వేనెంబర్ గల డీకేటి భూమిని స్వాధీనం చేసుకోవాలని తహసిల్దార్ మహమ్మద్ అజారుద్దీన్ ను సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పిఓపి రికార్డులో ఉన్న భూమిని తిరిగి వాళ్ళు క్రయ విక్రయాలు, డికేటి భూమిని క్రయవిక్రయాలు చేయడం కూడా నిబంధనల ప్రకారం నేరమన్నారు.ఈ సర్వే నంబర్ భూమిలో హక్కు ఉందని వచ్చే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు.సర్వేనెంబర్ 239లో భూమిని వెంటనే సరెండర్చేసుకోమనిసూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పోసాని డ్రామాలు ఆడారు

రైల్వే కోడూరు రూరల్ సీఐ వెంకటేశ్వర్లు



**రాజంపేట ,మేజర్న్యూస్:** రాజంపేట సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసాని కృష్ణమురళి నిన్న రాత్రి నుండి చాతి నొప్పితో బాధపడుతూ ఉండడంతో, ఆయనను హుటాహుటిన సబ్ జైలు అధికారులు రాజంపేట ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో ఈసీజీ తీసి రక్తపరీక్షలు నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలించాగా. సినీ నటుడు పోసాని కృష్ణ మురళి ఆరోగ్యం పరిస్థితి పై రైల్వే కోడూరు సీఐ వెంకటేశ్వర్లు ఆసక్తికర కామెంట్స్ చేశారు ఛాతీ నొప్పి అని పోసాని డ్రామా ఆడారు. ఆయన అడిగిన పరీక్షలు చేపించాము. పోసానికి ఎటువంటి ఆరోగ్య సమస్య లేదని కడప రిమ్స్ వైద్యులు తెలిపారు. దీంతో ఆయనను తిరిగి రాజంపేట సబ్ జైలుకు తరలిస్తున్నాం అని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## అనంతపురం గంగమ్మ తల్లికి కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి మండిపల్లి





**లక్కిరెడ్డిపల్లె మేజర్న్యూస్ :** లక్కిరెడ్డిపల్లె మండలం, అనంతపురం గంగమ్మ జాతర సందర్భంగా శనివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి కుటుంబ సమేతంగా గంగమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిమాట్లాడుతూరాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడు తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో గడపాలని గంగమ్మ తల్లిని మొక్కుకోవడం జరిగింద న్నారు. ప్రస్తుత వేసవికాలంలో గ్రామాలలో నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు గంగమ్మ తల్లి దీవెనలు ఉండాలన్నారు. గంగమ్మ జాతరలో ఎటువంటి చిన్న సంఘ టనలు జరగకుండా ప్రశాంతంగా గంగమ్మ జాతర జరగాలని గంగమ్మ తల్లిని కోరు కోవడం జరిగిందని మంత్రివర్యులు తెలి పారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు

